జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523


సంపుటి 13 సంచిక 298 విశాఖపట్నం బుధవారం 14 జులై 2021 8 పేజీలు వెల : 5.00

# రెంటికి చెడ్డ రేవడిలా ఏపీ..!



రాష్ట్రంలో ఏకచ్ఛత్రాధిపత్యం. ప్రజాదరణలో అందుకోలేనంత ఎత్తున అగ్రాసనం . నిత్యం జనం నీరాజనాలు. పంచాయతీ ఎన్నిక మొదలు పార్లమెంటు ఎన్నికల వరకూ ఏకపక్షమే. ప్రచారానికి వెళ్లకపోయినా తన పార్టీ వారికే పట్టం కడుతోంది ప్రజాతీర్పు. రాజకీయ ప్రత్యర్థులు దరిదాపుల్లో కనిపించడం లేదు. ఏ రాజకీయ పార్టీ నాయకుడికైనా ఇంతకు మించిన సౌలభ్యం, సౌఖ్యం ఉండవు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పొరుగు రాష్టం నుంచి ప్రత్యర్థి వచ్చి పడ్డాడు. ప్రతిపక్షాలను ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదని రూఢగీ తేలిపోయింది. కానీ ఈ కొత్త ప్రత్యర్థి విసిరే సవాల్ ప్రజల్లో తన పలుకుబడికి పరీక్ష పెడుతోంది. ఎంత సంయమనంగా ఉందామనుకున్నా అది చేతగానితనమనుకుంటారేమోననే భయం లోలోపల వెంటాడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపంలో కునుకు పట్టనీయని సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల మధ్య దాయాది వైరం ఉంది. అభివృద్ధి, సంక్షేమం వంటి అన్ని విషయాల్లోనూ ప్రజల్లోనూ, నాయకుల్లోనూ , పార్టీల్లోనూ పోలిక వస్తోంది. ఏపీ, తెలంగాణల్లో ఎవరు ముందున్నారనే ప్రశ్న పదే పదే వీరిడియా చర్చలకు కారణమవుతోంది. చంద్రబాబు నాయుడి పట్ల తీవ్రమైన వ్యతిరేకతతో జగన్ మోహన్ రెడ్డికి ఎన్నికల సమయంలో కేసీఆర్ చాలా సహకరించారు. సామదానభేదోపాయాలతో తెలంగాణతో సంబంధం ఉన్న రాజకీయ నేతలను జగన్ కు సానుకూలంగా మలిచారు. హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రా రాజకీయ వేత్తలకు వ్యాపారాలు, పరిశ్రమలు ఉండటంతో కేసీఆర్ చెప్పినట్లు చేయకతప్పలేదు. చంద్రబాబు నాయుడనే ఉమ్మడి శత్రువును కలిసికట్టుగా ఓడిరచి ఇంటికి పంపించేశారు. అంతవరకూ బాగానే ఉంది. తాజాగా పరిస్థితులు తిరగబడ్డాయి. జగన్ సోదరి పార్టీ పెట్టడం, తెలంగాణలో ప్రత్యర్థి పక్షాలు బలం పుంజుకోవడంతో యాంటీ ఆంధ్రా సెంటిమెంటును మరోసారి తలకు ఎత్తుకోక తప్పని స్థితి కేసీఆర్ కు ఎదురవుతోంది. అందులో భాగంగానే ఏపీ వ్యతిరేకతను కనబరుస్తున్నారు. ఏపీలో జగన్ కు ఉన్నంతటి ప్రబలమైన జనాదరణ కేసీఆర్ కు తెలంగాణలో లేదు. నలభ్కై శాతం ఓట్లు మాత్రమే టీఆర్ఎస్ తెచ్చుకోగలుగుతోంది. బీజేపీ, కాంగ్రెసు, ఇతర పార్టీల ఓటు షేర్ అరవై శాతం పైగా ఉంది. తప్పనిసరిగా పక్క రాష్ట్రంతో అవసరమైన సందర్భంలో అగ్గి పుట్టించుకోక తప్పదు. ఈ అనివార్యత కేసీఆర్ ను జగన్ కు పక్కలో బల్లెంలా మారుస్తోంది. కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఏపీ ముఖ్యమంత్రి పాలన విధానంపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తాజాగా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఏపీలో ఈ ఏడాది మొత్తానికి 10 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయనున్నట్లు జగన్ జాబ్ క్యాలెండర్ ప్రకటించారు. ఏపీ లో నిరుద్యోగుల సంఖ్య తెలంగాణ కంటే ఎక్కువగా ఉంది. గతంలో హైదరాబాద్ లో ఏదో రకంగా ఉపాధి వెదుక్కునే సదుపాయం ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత క్రమేపీ అవకాశాలు కుదించుకుపోతున్నాయి. ప్రయివేటు కంపెనీలు కూడా స్థానికులకే పెద్ద పీట వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అటు ప్రయివేటు ఉద్యోగాలకు ఆధారమైన పెద్దనగరాలు లేక, ప్రభుత్వ ఉద్యోగాలు కనుచూపు మేరలో కనిపించక అల్లాడిపోతున్నారు యువకులు. కేసీఆర్ ఉద్యోగ విధానాలతో తమ ప్రభుత్వ విధానాలను పోల్చుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగాల వంటివి కంటితుడుపు మాత్రమే తప్ప శాశ్వత ఉపాధి కాదనే భావన వ్యక్తమవుతోంది. ఈ అంశం జగన్ ప్రభుత్వంపై నిరసనకు, అసంతృప్తికి దారి తీసే సూచనలు కనిపిస్తున్నాయి. ఆనందంగా ఉన్నప్పుడు వరాలు ఇవ్వకూడదంటారు. అటువంటి సందర్భాల్లో మంచి చెడ్డలు, లాభనష్టాలను బేరీజు వేసుకునే మానసిక సమతుల్యత దెబ్బతింటుంది. గెలిచిన ఆనందంలో ఉమ్మడి రాజదానిగా ఉన్న హైదరాబాద్ లో పూర్తి హక్కులను జగన్ స్వచ్ఛందంగా వదిలేసుకున్నారు. సెక్రటేరియట్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగించేశారు. ఇతర కార్యాలయాలు సైతం మూత వేసేసుకున్నారు. అదే సమయంలో పదో షెడ్యూల్ లోని 140 సంస్థలు, తొమ్మిదో షెడ్యూల్ లోని 70 సంస్థల ఆస్తులకు సంబంధించి విభజనపై (మిగతా 2లో..)

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు జగన్: సజ్జల



అమరావతి: బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్ అని, బలహీనవర్గాల ఎదుగుదల కోసం ఆయన కృషి చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ సంక్షేమ పాలనను చూసి కొంతమంది ఓర్వలేకపోతున్నారని అన్నారు. దుష్ప్రచారాలను మనందరం కలిసి తిప్పి కొట్టాలన్నారు. దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్ అని గుర్తుచేశారు. గత నాయకులు బలహీనవర్గాలను ఓటుబ్యాంకుగా చూస్తే, బలహీనవర్గాల ఎదుగుదల కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. సంప్రదాయ బద్ధమైన రాజకీయాలు చేసి లబ్ధి కోసం కాకుండా భావితరాల భవిష్యత్తు కోసం చూసే నాయకుడు సీఎం జగన్ అన్నారు. కొంతమంది చేయలేని పనులను ముఖ్యమంత్రి జగన్ చేస్తుంటే రాజకీయ శూన్యంతో ఆరోపణలు చేస్తూ, పిచ్చిరాతలు రాస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుష్ప్రచారాలను మనమంతా కలిసి తిప్పికొట్టాలన్నారు. బీసీల్లోని 139 కులాలకు గొప్ప అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ఈ అవకాశం ఉపయోగించుకొని సామజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సీఎం జగన్ ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుంటున్నానని సజ్జల తెలిపారు.

## డిజిటల్ లైబ్రరీలన్నీ ...
# ఈ ఏడాదే పూర్తి కావాలి: జగన్



అమరావతి,జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు అన్నీకూడా ఈ ఏడాదే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జియో ట్యాగింగ్ చేసి నిర్మాణాల తీరుపై సమీక్ష చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు కార్యక్రమాలపై మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రాధాన్యక్రమంలో పనులు చేపట్టాలన్నారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమానికి పెద్ద పీట వేయాలని అధికారులకు జగన్ సూచించారు. (మిగతా 2లో..)

# ఆనందయ్యకు ఎమ్మెల్సీ పదవి!

### ఆయుర్వేద వైద్యుడు ఆనందయ్యకు బంపరాఫర్
### ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గవర్నర్‌కు లేఖ
### పరిశీలించాలని సీఎస్‌కు ఆదేశం



అమరావతి, జులై 13, ప్రజాపాలన ప్రతినిధి: కరోనాకు ఆనందయ్య మందు తయారుచేసి ఫేమస్ అయిన నెల్లూరు జిల్లాకు చెందిన ఆనందయ్యకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని డిమాండ్ పెరుగుతోంది. తాజాగా వెన్నెల ఫౌండేషన్ వైస్‌చైర్మన్ సుంకర నరేష్ గవర్నర్‌కు లేఖ రాశారు. కరోనా వైరస్‌కు విరుగుడుగా ఆయుర్వేద మందు తయారుచేసి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న కృష్ణపట్నం ఆనందయ్యను అదృష్టం వరించబోతోందా?.. త్వరలోనే ఆయన చట్టసభల్లోకి అడుగు పెట్టనున్నారా? పరిస్థితులు చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. ఆనందయ్యకు గవర్నర కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వెన్నెల ఫౌండేషన్ వైస్‌చైర్మన్, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బీబీ హరిచందన్‌కు లేఖ రాశారు. అయితే నరేష్ లేఖపై స్పందించిన ఏపీ గవర్నర్ కార్యదర్శి దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు లేఖ రాశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(3)(ఈ) మరియు 171(5) ప్రకారం ఆనందయ్యను ఎమ్మెల్సీగా నియమించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. మరోవైపు తన లేఖకు గవర్నర్ కార్యదర్శి స్పందించి సీఎస్‌కు లేఖ రాయడంపై నరేష్ హర్షం వ్యక్తం చేశారు. తన విన్నపాన్ని మన్నించి రాష్ట్ర ప్రభుత్వం ఆనందయ్యను ఎమ్మెల్సీగా నియమిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## రఘురామ వ్యవహారంపై స్పీకర్‌కు ఫిర్యాదు: ఎంపీ మార్గాని భరత్



తూర్పుగోదావరి: ఎంపీ రఘురామ కృష్ణరాజు వ్యవహారంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశామని రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ అన్నారు. రఘురామపై 290 పేజీల డాక్యుమెంట్‌ను స్పీకర్‌కు అందజేశామన్నారు. వారం రోజుల్లోనే రఘురామకు నోటీసులు వస్తాయని భావిస్తున్నామని తెలిపారు. స్పీకర్‌కు ఉన్న విచక్షణ అధికారాలతో వేటు వేస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ.. రఘురామ కృష్ణరాజు వైఎస్సార్‌సీపీ అధినేత, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వెళ్తున్నారని విమర్శించారు. ఆయన పాల్పడుతున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. గతంలో జరిగిన శరద్ యాదవ్ ఘటన కూడా స్పీకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

## మురళీమోహన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

### జయభేరీ సంస్థకు షాకిచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: సినీ నటుడు, టీడీపీ నేత మురళీ మోహన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురయ్యింది. హెచ్ఎండీఏ నిబంధనలను అతిక్రమించిన జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జయభేరీ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నుంచి కొనుగోలు చేసిన ఫ్లాట్ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారంటూ ఓ కొనుగోలుదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో కొనుగోలుదారుడికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.



# చైనాలో తగ్గిపోతున్న బిలీయనర్లు

బీజింగ్, జూలై 13, :చైనీస్ బిలియనీర్ల సంపద గత కొన్ని నెలల నుంచి తగ్గిపోతోంది. ముఖ్యంగా ఫైనాన్షియల్, టెక్ కంపెనీల ఓనర్లకు చైనా ప్రభుత్వం నుంచి గట్టి దెబ్బ తగులుతోంది. ఈ దేశంలో కంపెనీల పవర్ మరింత పెరుగుతోందని గుర్తించిన జిన్‌పింగ్ ప్రభుత్వం వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. అలీబాబా, యాంట్ ఫైనాన్షియల్, టెన్సంట్, తాజాగా దీదీ గ్లోబల్ వంటి కంపెనీలపై స్క్రూటినీ పెంచిన ప్రభుత్వం, వీటిని కంట్రోల్‌లో ఉంచేందుకు రెగ్యులేషన్స్‌ను కఠినం చేస్తోంది. ప్రభుత్వంలో చైనీస్ బిలియనీర్ల ప్రమేయాన్ని తగ్గించాలని చూస్తోంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో ప్రపంచంలోని టాప్ 10 బిలియనీర్ల సంపద సుమారు 209 బిలియన్ డాలర్లు పెరిగింది. కానీ, ఇదే టైమ్‌లో చైనీస్ బిలియనీర్ల సంపద 16 బిలియన్ డాలర్లు తగ్గింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో వీరి ర్యాంకులు కిందకి పడుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ స్క్రూటినీ పెరగడంతో వీరి కంపెనీల షేర్లు నష్టపోతున్నాయి. చైనీస్ బ్రాడ్ మార్కెట్ పెరుగుతున్నప్పటికీ, కొంత మంది చైనీస్ బిలియనీర్ల షేర్లు మాత్రం 13 శాతం నష్టపోయాయి. కిందటి నెల 30 న న్యూయార్క్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయిన క్యాబ్ సర్వీస్ కంపెనీ దీదీ షేర్లు ఒకే రోజులో 14 శాతం పడిపోయాయి. యాప్ స్టోర్ నుంచి దీదీని చైనీస్ ప్రభుత్వం బ్యాన్ చేసింది. కస్టమర్ల పర్సనల్ డేటాను సేకరించి, చట్టానికి విరుద్ధంగా ఈ కంపెనీ వాడుతోందని చైనీస్ ప్రభుత్వం పేర్కొంది. కిందటేడాది జాక్ మా కు చెందిన యాంట్ గ్రూప్ ఐపీఓను చైనీస్ ప్రభుత్వం ఆపేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచే బిలియనీర్లపై చైనీస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టడం మరింత పెరిగింది. ఫైనాన్షియల్ సర్వీస్ నుంచి ఇంటర్నెట్ ప్లాట్‌ఫామ్స్ వరకు పెద్ద కంపెనీలు ప్రజల డేటాను పెద్ద మొత్తంలో సేకరిస్తున్నాయని అక్కడి ప్రభుత్వం చెబుతోంది. ఈ డేటాను విదేశాలకు చేరవేస్తాయని జిన్‌పింగ్ ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా విదేశీ స్టాక్ మార్కెట్లలో లిస్ట్ కావాలంటే మొదట సైబర్ సెక్యూరిటీ రివ్యూను పూర్తి చేయాల్సి ఉంటుందని చైనీస్ ప్రభుత్వం ఓ డ్రాఫ్ట్‌ను కూడా తీసుకొచ్చింది. చైనీస్ ప్రభుత్వం కొన్ని అంశాలపై ఆందోళనలను వ్యక్తం చేస్తోంది. టెక్ ఇండస్ట్రీలో యాంటికాంపిటేటివ్ (కాంపిటేషన్ లేకుండా చేయడం), కొన్ని లెండింగ్ యాప్‌లపై తక్కువ రెగ్యులేషన్స్ ఉండడంతో ఫైనాన్షియల్ స్టెబిలిటీకి గండి పడడం, పెద్ద కంపెనీలు సెన్సిటివ్ డేటాను విపరీతంగా సేకరించడం వంటి అంశాలు ప్రభుత్వాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. వీటికి తోడు చైనాలో పెద్ద కంపెనీల ఇన్‌ఫ్లూయెన్స్ ఎక్కువవుతుండడంతో అక్కడి రాజకీయాల్లో వీరి పాత్రను తగ్గించాలని కూడా చైనీస్ గవర్నమెంట్ కంకణం కట్టుకుంది. సౌత్ కొరియా గవర్నమెంట్‌లో అక్కడి బిలియనీర్ల ప్రమేయం ఎక్కువగా ఉంటుంది. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలని చైనీస్ గవర్నమెంట్ చూస్తోంది. గత కొంత కాలంగా చూస్తే చైనీస్ రాజకీయ పార్టీలలో బిలియనీర్ల పాత్ర తగ్గుతోంది. హురున్ రిపోర్ట్ ప్రకారం, చైనీస్ పీపుల్స్ పొలిటకల్ కాన్ఫరెన్స్, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌లలో బిలియనీర్ల సంఖ్య 5.8 శాతంగా ఉంది. గత ఎనిమిదేళ్లలో ఇదే తక్కువని ఈ రిపోర్ట్ పేర్కొంది. 2013 లో ఈ పార్టీలలో బిలియనీర్ల సంఖ్య 15.3 శాతంగా ఉంది. ప్రభుత్వ దెబ్బకు ఈ కామర్స్ కంపెనీ పిండ్యుడ్యు చైర్మన్ కొలిన్ హాంగ్ తన పదవి నుంచి తప్పుకున్నారు. బిలియన్ డాలర్ల విలువైన షేర్లను డొనేట్ చేశారు. బైట్ డ్యాన్స్ ఫౌండర్ జాంగ్ యిమింగ్ సీఈఓ పదవి నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. తన టైమ్‌ను ఎడ్యుకేషనల్ ఛారిటీకి కేటాయిస్తానని చెప్పారు. మైటున్ చైర్మన్ వాంగ్ జింగ్ రీసెంట్‌గా ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారుల నుంచి వార్నింగ్ రావడంతో సైలెంట్‌గా ఉన్నారు. ఈ చర్యలన్ని చైనాకు లాంగ్ టెర్మ్‌లో పెద్దగా సాయపడవని ఎనలిస్టులు చెబుతున్నారు.

రెగ్యులేషన్స్ పెరిగితే ఇన్వెస్టర్ల కాన్ఫిడెన్స్ దెబ్బతింటుందని, వీరు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు రారని అంటున్నారు. విదేశాల్లో చైనీస్ కంపెనీలు లిస్టింగ్ కావడాన్ని చైనా ప్రభుత్వం ఆపితే గ్లోబల్ వెంచర్ క్యాపిటలిస్టులు ఆ దేశంలో ఇన్వెస్ట్ చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తాయని చెబుతున్నారు. ఒక విధంగా ఇది ఇండియాకు మేలు చేస్తుంది. చైనా నుంచి బయటకొచ్చే ఇన్వెస్ట్‌మెంట్లను ఇండియా ఆకర్షించగలిగితే దేశ ఎకానమీ డెవలప్ అవుతుంది

# రెంటికి చెడ్డ రేవడిలా ఏపీ..!

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి హామిరీ తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం కేసీఆర్ దే పైచేయిగా మారింది. ఈ విషయం కూడా ప్రజల్లో చర్చకు పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ తో తన రాజకీయ అవసరాలు తీరిపోవడంతో జగన్ కు సహకరించేందుకు కేసీఆర్ సిద్ధంగా లేరు. కృష్ణా జలాల పంపిణీపై చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండువంతులు ఆంధ్రాకు, ఒక వంతు తెలంగాణకు సరఫరా చేసేందుకు ఒప్పుకున్న కేసీఆర్ ప్రస్తుతం అడ్డం తిరుగుతున్నారు. సగం, సగం పంచుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి నిస్సహాయంగా మారిపోయారు. ఇది కచ్చితంగా ఆయనకు రాజకీయంగా నష్టం చేకూరుస్తుంది. ముఖ్యమంత్రి జగన్ బలహీనతను ప్రజల్లో చర్చకు పెట్టి ప్రతిపక్షాలు నిలదీసే అవకాశాలున్నాయి. ఆంధ్రా రాజకీయ పార్టీలకు అధికార వైసీపీపై పోరాటానికి అవసరమైన అస్త్రాలను కేసీఆర్ సమకూరుస్తున్నారు. బలహీనంగా ఉన్న విపక్షాలు పోరాటం చేసేందుకు కొత్త ముడిసరుకును అందిస్తున్నారు.

### డిజిటల్ లైబ్రరీలన్నీ ...

# ఈ ఏడాదే పూర్తి కావాలి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో 14వేల ట్రైసైకిళ్లు

గ్రామాల్లో 14వేల ట్రైసైకిళ్లు ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ అంగీకారం తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలకు సమీపంలో ఉన్న పల్లెల్లో 1034 ఆటోలు ఏర్పాటు, వాటితోపాటు మరిన్ని వాహనాలను కొనుగోలుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూరల్ ప్రాంతాల్లో కూడా ఎక్కడైనా వెట్ వేస్టేజ్ ఉంటే దాన్ని తరలించేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ఒక ప్రత్యేక నంబర్‌ను గ్రామాల్లో డిస్‌ప్లే చేయాలని, దానికి కాల్ చేయగానే సంబంధిత వాహనం ద్వారా వేస్టేజ్ సేకరించి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలని అధికారులకు సూచించారు. అపరిశుభ్రత, దోమలవల్ల రోగాలు వస్తున్నాయని అలాంటి పరిస్థితులను నివారించాలన్నారు. బలోపేతమైన పారిశుద్ధ్య కార్యక్రమాల వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

'వైఎస్సార్ జలకళ' ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు

వైఎస్సార్ జలకళ ప్రాజెక్టు చాలా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని సీఎం జగన్ అన్నారు. లక్ష మందికి పైగా రైతులకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. చిన్నచిన్న నదులపై ఉన్న బ్రిడ్జిల వద్ద చెక్‌డ్యామ్ తరహాలో నిర్మాణాలు చేపట్టాలని, కనీసం 3, 4 అడుగుల మేర అక్కడ నీరు నిల్వ ఉండేలా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. తద్వారా భూగర్భ జలాలు బాగా పెరుగుతాయని సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ జలకళ ప్రాజెక్టు సమర్థవంతంగా ముందుకుసాగాలని, దానిపై ఒక కార్యాచరణ తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని బ్రిడ్జిల వద్ద ఈ నిర్మాణాలు చేయాలని, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, రెవిన్యూ, మున్సిపల్ శాఖ మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సమగ్రసర్వేను ఉద్ధృతంగా చేయడంపై కమిటీ దృష్టిపెట్టనుందని సీఎం జగన్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భారీగా పెరిగిన ప్రత్యక్ష పన్నులు

ముంబై, జూలై 13, :కరోనాతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్‌లు విధించినా.. దాని ప్రభావం ఆర్థిక వృద్ధిపై కనిపించినా ప్రత్యక్ష పన్ను వసూళ్లు మాత్రం తీపి కబురందించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు రెట్టింపయ్యాయి. రూ.2.49 లక్షల కోట్లకు పైగా వసూలయ్యాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేకించి పర్సనల్ ఇన్‌కం టాక్స్, అడ్వాన్స్ టాక్స్ వసూళ్లు జరిగాయని ఆదాయం పన్నుశాఖ వర్గాలు తెలిపాయి. గత ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ నెల మూడో తేదీ వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు నికరంగా రూ.2.49 లక్షల కోట్లకు చేరాయి.గతేడాది ఇదే నెలలో కేవలం రూ.1.29 లక్షల కోట్ల పై చిలుకు వసూలయ్యాయి. దీని ప్రకారం పన్ను వసూళ్లు 91 శాతం పెరిగాయి. కరోనాతో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనా 2021-22 నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు దృఢంగా పుంజుకున్నాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.2.86 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇదే టైంలో గతేడాది రూ.1.94 లక్షల కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇందులో కార్పొరేట్ ఇన్‌కం టాక్స్, పర్సనల్ ఇన్‌కం టాక్స్, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ (ఎస్ఐటీ) ఉన్నాయి.ప్రత్యక్ష పన్ను వసూళ్ల ధోరణి ప్రోత్సాహకరంగా ఉందని ఐటీ విభాగం వర్గాలు చెబుతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిర్దేశించిన పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోగలమని భావిస్తున్నాయి. పారదర్శకమైన, ఫెయిర్ టాక్సేషన్ విధానం విశ్వాసం పెంచుతుందని ఆ వర్గాల కథనం.

# మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

ముంబై, జూలై 13, :దేశంలో కరోనా స్పీడ్ మళ్లీ పెరుగుతోంది. ఓవైపు వ్యాక్సినేషన్ వేగం తగ్గుతుండటం, మరోవైపు వైరస్ వ్యాపించే రేటు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కరోనా రూల్స్‌ను జనం పాటించకపోవడం మరింత కలవరపెడుతోంది. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి ఎంత వేగంగా కరోనా వ్యాపిస్తుందో ఆ విలువను 'ఆర్ వాల్యూ' అంటారు. చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్స్‌కు చెందిన సితభ్ర సిన్హా నేతృత్వంలోని టీమ్ ఈ ఆర్ వాల్యూను అనలైజ్ చేసింది. కరోనా పాండమిక్ పోవాలంటే ఆర్ విలువ ఒకటి కన్నా తక్కువుండాలని చెప్పింది. ఆర్ విలువ మార్చి 9 నుంచి ఏప్రిల్ 11 మధ్య 1.37గా ఉందని, మే 11 నాటికి ఒకటి కన్నా తక్కువగా 0.98గా నమోదైందని, జూన్ 16 నాటికి 0.78కు పడిపోయిందని సితభ్ర వివరించారు. కానీ లాక్‌డౌన్ సడలింపులు, జనం రూల్స్ పాటించకపోవడంతో వ్యాప్తి మళ్లీ పెరుగుతోంది. ఆ ప్రకారం జూన్ 20 నుంచి జులై 7 మధ్య ఆర్ వాల్యూ 0.78 నుంచి 0.88కు పెరిగిందని సితభ్ర చెప్పారు. కానీ లాక్‌డౌన్ సడలింపులు, జనం రూల్స్ పాటించకపోవడంతో వ్యాప్తి మళ్లీ పెరుగుతోంది. ఆ ప్రకారం జూన్ 20 నుంచి జులై 7 మధ్య ఆర్ వాల్యూ 0.78 నుంచి 0.88కు పెరిగిందని సితభ్ర చెప్పారు. ప్రస్తుతానికి ఆర్ వాల్యూ తక్కువగానే ఉన్నా పరిస్థితి ఇలాగే ఉంటే త్వరలోనే పెరిగి వచ్చే నెలలో మూడో వేవ్ రావొచ్చని, సెప్టెంబర్‌లో పీక్‌కు వెళ్లొచ్చని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. దేశవ్యాప్తంగా జూన్ 21 నుంచి జులై 10 మధ్య 9.1 కోట్ల డోసులను పంపిణీ చేశారు. అంతకుముందు జూన్ 1 నుంచి జూన్ 20 మధ్య వేసిన డోసులతో పోలిస్తే ఇది 3.05 కోట్లు ఎక్కువ. కానీ 5 రోజుల ప్రకారం వ్యాక్సినేషన్‌ను లెక్కేస్తే తగ్గుదల కనిపిస్తోంది. జూన్ 21 నుంచి 25 వరకు 3.27 కోట్ల డోసులు వేశారు. అంటే రోజుకు 65 లక్షల డోసులను పంపిణీ చేశారు. జూన్ 21న అత్యధికంగా 86 లక్షల డోసులు వేశారు. ఆ తర్వాత జూన్ 26 నుంచి 30 మధ్య వ్యాక్సినేషన్ 39 శాతం తగ్గింది. సరాసరి రోజుకు 39 లక్షల డోసులే వేశారు. జులై 1 నుంచి 5 మధ్య 6 శాతం పెరిగింది. సరాసరి రోజుకు 42 లక్షల మందికి వ్యాక్సిన్ ఇచ్చారు. కానీ జులై 5 నుంచి 10 మధ్య 16 శాతం తగ్గింది. మొత్తంగా జూన్ 1 నుంచి జూన్ 5 వరకు జరిగిన వ్యాక్సినేషన్‌తో జులై 5 నుంచి జులై 10 జరిగిన దానితో పోలిస్తే వ్యాక్సినేషన్ 45.6 శాతం తగ్గింది.

# జనాభా రాజకీయం..!



ఇద్దరు పిల్లలు ముద్దు... ఆపై ఇక వద్దు! తలకిందుల ఎర్ర త్రికోణం, చిన్న కుటుంబం బొమ్మతో... ఒక తరానికి సుపరిచితమైన కుటుంబ నియంత్రణ (కు.ని.) ప్రచార నినాదం ఇది. నలభై ఏళ్ళ పైచిలుకు క్రితం ఇందిరా గాంధీ హయాంలోని కేంద్ర సర్కార్ చేపట్టిన ఉద్యమ విధానం అది. అప్పట్లో ఆ విధానమెంత విజయవంతమైందీ, సంజయ్ గాంధీ సారథ్యంలో బలవంతపు కు.ని. శస్త్రచికిత్సలు ఎలా వివాదాస్పదమైందీ వేరే కథ. కానీ, ఇప్పుడు ఇద్దరు పిల్లలు దాటకుండా ఉంటేనే ప్రభుత్వ సాయమంటున్నారు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్. ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉంటే ప్రభుత్వ పథకాలకూ, పదోన్నతులకూ, ఉద్యోగాలకూ, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి కూడా అనర్హులనే జనాభా నియంత్రణ బిల్లును ఆ రాష్ట్ర లా కమిషన్ ప్రకటించడం చర్చ రేపుతోంది. ఒక సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రతిపాదన చేస్తున్నారని కొందరి వాదన. విద్య, సామాజిక చైతన్యం అంతగా లేని గ్రామీణ, సామాజిక బలహీన వర్గాల ప్రయోజనాలను ఈ బిల్లు దెబ్బతీస్తుందని విశ్లేషకుల మాట. కాంగ్రెస్, సమాజ్‌వాదీ లాంటి ప్రతిపక్షాలు ఈ బిల్లును విమర్శిస్తుంటే, మిత్రపక్షమైన జేడీయూ, సాక్షాత్తూ వీహెచ్‌పీ సైతం విభేదించడం గమనార్హం. కానీ, జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవ వేళ రానున్న పదేళ్ళ కాలానికి 'జనాభా విధానం ముసాయిదా'ను ఆవిష్కరించిన యోగి... ఇద్దరు సంతానమే ఉండాలనే విధానంపై తనదైన వివరణ ఇచ్చారు. అధిక జనాభా వల్ల దారిద్ర్యం పెరుగుతుందనీ, కాబట్టి దేశంలోనే అత్యధిక జనాభా గల రాష్ట్రమైన యూపీ ప్రజల్లో చైతన్యం తేవాలనీ ఈ కాషాయాంబరధర ముఖ్యమంత్రి చెప్పిన మాటల్లో కొట్టిపారేయడానికేమీ లేదు. కానీ సంతానాన్ని బట్టే సంక్షేమ పథకాలన్న మాటే తేనెతుట్టెను కదిలించింది. నిజానికి, 'పరిమిత కుటుంబం... అది పరిమళ కుసుమ కదంబం' అంటూ ఒకప్పుడు రేడియోలో మారుమోగిన కవి వాక్కు మన దేశమంతటికీ వర్తిస్తుంది. సందేహం లేదు. మన పక్కనే ప్రపంచంలోకెల్లా అధిక జనాభాతో చైనా ఇప్పటికీ సతమతమవుతూనే ఉంది. అందుకే, నియంత్రణ కోసం ఇద్దరే సంతానమనే షరతు పెట్టింది. చైనాతో పాటు వియత్నాం లాంటి దేశాలు జనాభా చట్టాన్ని అమలు చేశాయి. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం 2001-11 మధ్య కాలంలో భారతదేశ సగటు జనాభా పెరుగుదల 17.7 శాతం. మిగిలిన రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ కొంత మెరుగ్గా ఉన్నా, యూపీ, బిహార్ చాలా వెనుకబడ్డాయి. ఇక దేశ జనాభాలో 16.5 శాతం యూపీదే! పరిస్థితి ఇలాగే కొనసాగితే, చైనాను మించిపోయి ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా గల దేశంగా భారత్ అవతరిస్తుందనీ, 2050 నాటి కల్లా మన జనాభా 169 కోట్లు దాటేస్తుందనీ అంచనా. తరుగుతున్న ప్రకృతి వనరులు, పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ఇన్ని కోట్లమందికి అన్నవస్త్రాలు, ఆశ్రయం అందించడం, ప్రాథమిక వసతులు కల్పించడం పోనుపోనూ అసాధ్యమే. సాక్షాత్తూ ప్రధాని మోదీ 2019లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పరిమిత కుటుంబాన్ని పాటించడం కూడా ఒక రకమైన దేశభక్తే అని ప్రవచించింది అందుకే. ఈ నేపథ్యంలోనే యూపీ, అస్సాం లాంటి రాష్ట్రాలు జనాభానియంత్రణ చట్టాల బాట పడుతున్నాయనుకోవచ్చు. ఎన్నికలైపోయిన అస్సాంలో క్రమంగా ఇద్దరు సంతానం చట్టాన్ని అమలులోకి తేవాలనుకుంటే, మరో ఎనిమిది నెలల్లో ఎన్నికలున్న యూపీలో యోగి తొందరపడుతున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ గణనీయ సంఖ్యలో ముస్లింలు ఉన్నారనేది గణాంకాల లెక్క. మరి, ఇప్పటికిప్పుడు ఓ చట్టం చేసి, అధిక సంతానం ఉందనే ఒకే కారణంతో బలహీన, సామాన్య కుటుంబాల సంరక్షణ, సంక్షేమం, సమున్నతి లాంటి బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకోవచ్చా అన్నది ధర్మసందేహం. యూపీ తక్షణ బిల్లు ప్రతిపాదనలో పరమార్థం ఏమైనా, ఎన్నికల ముందు చేస్తున్న ఈ 'జనాభా రాజకీయం' ఫక్తు 'మార్కెటింగ్ ఎత్తుగడ'గా కొందరు అభివర్ణిస్తున్నారు. ఇద్దరు సంతానమే అయితే విద్యుత్, మంచినీటి చార్జీలు తగ్గిస్తామనీ, ఒకరే సంతానమైతే నగదు ప్రోత్సాహకాలిస్తామనీ యోగి సర్కార్ ఉవాచ. నిపుణులేమో ఇలాంటి ఏకైక సంతాన ప్రతిపాదన చివరకు లింగ నిష్పత్తి మొదలు అనేక అంశాలలో అసమతౌల్యానికి దారి తీసే ముప్పు ఉందంటున్నారు. ఇప్పటికైతే ఈ ప్రతిపాదిత చట్టం మీద ఈ నెల 19 వరకు ప్రజలు తమ అభిప్రాయాలు చెప్పే అవకాశమైతే ఇచ్చారు. కానీ, ఇంట్లో ఎంతమంది ఉన్నా రేషన్ కార్డు మీద నలుగురికే సరుకులిస్తామనీ, ఇద్దరు మించి సంతానమైతే స్థానిక ఎన్నికలలో పాల్గొనే వీలు లేదనే మాటలు సహజంగానే అందరికీ రుచించక పోవచ్చు. కొన్ని వర్గాలను సామాజికంగా, రాజకీయంగా దూరం పెడుతున్నారని అనుమానించవచ్చు. అయితే, స్థానిక సంస్థల పోటీపై షరతు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో అమలులో ఉందని గుర్తించాలి. ఆధునిక కాలంలో 'చిన్న కుటుంబం... చింతలు లేని కుటుంబం' అనే మాటతో విభేదించేవాళ్ళు ఎవరూ ఉండరు. కానీ గత నవంబర్‌లో 'లవ్ జిహాద్ చట్టం', ఇప్పుడీ కొత్త జనాభా బిల్లు ఇలా యూపీ సర్కార్ పడుతున్న హడావుడే అసలు సమస్య. అన్ని వర్గాలకూ వర్తింపజేస్తామనీ, అందరినీ కలుపుకొనిపోతామనీ పాలకులు చెబుతున్నా ఎవరి అనుమానాలు వారికి ఉన్నాయి. వెరసి, 2019 లోక్‌సభ ఎన్నికలలో 'ట్రిపుల్ తలాక్ బిల్లు' లానే రానున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలలో ఈ బిల్లు ఓ ప్రధానాంశం కావచ్చు. అదే జరిగితే... ఓటర్ల తీర్పు కోరనున్న ఆదిత్యనాథ్‌కు ఈ ఇద్దరు పిల్లల కొత్త బిల్లు ఒకటికి రెండు ఓట్లు రాలుస్తుందా, లేక కష్టాల పాలు చేస్తుందా అన్నది వేచి చూడాలి.



## ఎమ్మెల్సీ లేళ్ళఅప్పిరెడ్డితో మాజీఎమ్మెల్యే ఆమంచి భేటీ

చీరాల(ఒంగోలు) : మాజీఎమ్మెల్యే, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్, తాడేపల్లిలో శాసనమండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డితో భేటీ అయ్యారు. ఎమ్మెల్సీగా నియమితులైన లేళ్ళ అప్పిరెడ్డిని, మర్యాదపూర్వకంగా కలసి, శాలువ, బొకేతో సత్కరించి అభినందించారు. పార్టీ వ్యవహారాలను ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమములో ఆమంచితో పాటు, ఏఎంసీ చైర్మన్ మార్పు.గ్రిగొరీ, ప్రముఖన్యాయవాది కర్నేటి రవి, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు, మాజీ కౌన్సిలర్లు గుద్దంటి సత్యనారాయణ, శీలం శ్యాంబాబు, వైసిపి నాయకులు యాతం మెరీబాబు, గరికపాటి సుధీర్ బాబు, కోటి దాసు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల బార్ అసోసియేషన్ వారికికరోనా నివారణ మందు పంపిణి

- కరోనా రహిత చీరాల నియోజకవర్గమే, యడం చినరోశయ్య ఫౌండేషన్ లక్ష్యం



చీరాల(ఒంగోలు) : చీరాల నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, కరోనా రహిత ప్రాంతంగా చీరాల నియోజకవర్గం ఉండాలనే లక్ష్యంతో, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యడం బాలాజీ సౌజన్యంతో, స్వర్గీయ ఏఎంసీ మాజీ చైర్మన్ యడం.చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆనందయ్య కరోనా నివారణ మందు పంపిణీ చేస్తున్నామని, ఫౌండేషన్ వైస్ చైర్మన్ గోపాలం లక్ష్మీదీపక్ స్పష్టం చేశారు. యడం చినరోశయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చీరాల బార్ అసోసియేషన్ వారికి యడం బాలాజీ సారథ్యంలో, ఆనందయ్య కరోనా నివారణ మందు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలం లక్ష్మీదీపక్, గుర్రం అనిల్, పోతినేని వెంకటాద్రి, నీలి కస్తూరినాథ్, చల్లా సురేష్, మేరుగ రవికుమార్, చంద్రశేఖర్‌రావు, రమేష్, టివి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సంఘము ఆధ్వర్యంలో,జీడిబట్టి కార్మికులకు పుట్టగొడుగులు పంపిణీ



చీరాల(ఒంగోలు) : పట్టభద్రుల సంఘము ఆధ్వర్యంలో, సంఘ సభ్యురాలు కుమారి.వెంకటసాయి స్నేహమల్లిక ఆర్థిక సహకారంతో, జీడిబట్టి కార్మికులకు పౌష్టికాహారం పుట్టగొడుగుల పంపిణీ, అల్పాహారాన్ని అందచేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి ఉక్కుమనిషి కమిటీ అధ్యక్షులు, రైల్వేశాఖలో విశ్రాంత వుద్యోగి దుగ్గి.రామచంద్రరావు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బలవర్ధక ఆహారం స్వీకరించాలి అని,అందులో ముఖ్యంగా విటమిన్ బి,విటమిన్‌సి,మరియు అధికముగా విటమిన్ డి లభించే పోషక పదార్థాలు తినవలసిందిగా కోరారు. మరో ముఖ్యఅతిధి.ఏరిచెర్ల రత్నం మాట్లాడుతూ, ఆనందయ్య మూలికా వైద్య ఓషదం స్వీకరించినవారు మాంసాహారం తినరాదని,ప్రకృతి సహజంగా ఏర్పడిన పుట్టగొడుగులు, నిమ్మకాయల పులిహొర, చింత చిగురుతో చేసిన పదార్థాలు, పీచుపదార్థాలు, మునగ, ఆకు కూరలు తినవలసినదిగా, జీడీబట్టీ కార్మికులందరూ మాస్కులు దరిస్తూ, సామాజికదూరాన్ని పాటిస్తూ, తమ జీవనాధారఉపాధిలో పాల్గొనవలసినదిగా కోరారు.యజమానులకు కూడా ధైర్యం, ఇబ్బందులు లేకుండా ఉండునన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, రామన్నపేట పంచాయతీ వార్డ్ మెంబెర్ ఊటుకూరి.కోటిస్వామిగుప్తా, నక్కా.శంకర్, కత్తి.రమణయ్య, ఇండ్ల.సుబ్బయ్య, మహిళాకార్మికులు,పూల శ్రీనివాసరావు,గుడుమూటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎనలేని సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవి క్లబ్ సేవలు మరువలేం

- చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సీఈవో వలివేటి.మురళీకృష్ణ
- సీఈసీలో కరోనా నివారణకై ఆనందయ్య మందు ఉచిత పంపిణీ

చీరాల(ఒంగోలు) : ఎనలేని ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, వాసవీ క్లబ్ సామాజిక సేవలు మరువలేనివని, స్ఫూర్తిదాయకమని, చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సీఈవో వలివేటి మురళీ కృష్ణ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సీఈవో. వలివేటి మురళికృష్ణ సౌజన్యంతో, చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో, కరోనా నివారణకై నెల్లూరు కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేద మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవఅతిధులుగా, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 205ఎ డైరెక్టర్ వి.బి.వి. సత్యనారాయణ, క్యాబినెట్ సెక్రటరీ తమ్మన.పవన్‌కుమార్ లు, పాల్గొని మాట్లాడుతూ, ఆనందయ్య మందు ద్వారా ఎంతో మంది లబ్ధి పొందారని, నమ్మకంతో మందు తీసుకోవడం వల్ల మాత్రమే, ప్రయోజనం ఉంటుందని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా చీరాల ఇంజనీరింగ్ కళాశాల తో పాటు, పాండురంగ వృద్ధాశ్రమం, ఎస్.జె.రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో, మొత్తం ఇప్పటి వరకు ఏడువేల మందికి, ఈ కరోనా మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో, వాసవీ క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందని, ఎన్నోసార్లు వాసవి క్లబ్ సేవలను, పత్రికల ద్వారా, టీవీ చానల్స్ ద్వారా చాలాసార్లు విన్నానని, వాసవీ క్లబ్ చేపట్టినసామాజిక సేవా కార్యక్రమాలు చూడటం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అన్నారు. కళాశాలల సిబ్బందికి, కరోనా నివారణకై ఆనందయ్య మందు పంపిణీ చేసినందుకు, కళాశాల సీఈవో వలివేటి మురళీకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో.ఫణికుమార్, వివిధ విభాగాధిపతులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.







## టిడిపి ఆధ్వర్యంలో ధర్నా

ఏలూరుజులై 13, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ఈరోజు 2019 ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని టీడీపీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిచారు. 2019 ఉపాధి హామీ పనులు ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ, ఎంపీటీసీలు చేసిన పనుల బిల్లులు రాకపోవడంతో వారు అప్పులపాలై రోడ్డున పడే పరిస్థితి ఎర్పడింది. దీనిని మేము తీవ్రంగా కండిస్తున్నాము అని తెలియజేశారు.

## ఉచితంగా మందుల పంపిణీ

ఏలూరుజులై 13, ప్రజాపాలన ప్రతినిధి: మాదేపల్లి గ్రామం లో 104 ఈరోజు మాదే పల్లి శివాలయం దగ్గర ఈరోజు మందులు నెలవారి మందులు కానీ బీపీ షుగరు మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది డాక్టర్ గారు మా దే పల్లి ఏఎన్ఎం రత్నకుమార్ గారు రాజేశ్వరి గారు ఆశ వర్కర్ పరమేశ్వరి గారు ఆశా వర్కర్స్ మా దే పల్లి సచివాలయం వాలంటరీ సచివాలయం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు



## తిరుపతి రుయా ఆస్పత్రి ఘటనపై హైకోర్టులో విచారణ

అమరావతి: తిరుపతి రుయా ఆస్పత్రి ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది. రుయాలో కరోనా రోగులు మరణించిన ఘటనపై టీడీపీ నేత పీఆర్ మోహన్ పిల్ దాఖలు చేశారు. కలెక్టర్ రిపోర్టును ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. ఆక్సిజన్ సరఫరా చేసే రవాణా ఏజెన్సీ నిర్లక్ష్యం వల్లే ఆక్సిజన్ రాలేదని నివేదికలో ప్రభుత్వం పేర్కొంది. ఆ ఘటనకు సంబంధించిన బాధ్యులపై కేసు నమోదు చేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది యలమంజుల బాలాజీ కోరారు. నిజామాబాద్‌లో కూడా అంబులెన్స్ డ్రైవర్ ఇలానే చేస్తుండటంతో.. అతనిపై కేసు నమోదు చేసిన విషయాన్ని హైకోర్టు దృష్టికి బాలాజీ తీసుకువచ్చారు. ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని కోర్టు ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం మూడు వారాల సమయం కోరింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత కేసు విషయం పరిశీలిస్తామని హైకోర్టు పేర్కొంది.

## నో మాస్క్ నో ఎంట్రీ



కంచికచర్ల జూలై 13(ప్రజాపాలన)ప్రతి ఒక్కరు కోవిడ్ బారిన బారినపడకుండా ప్రతి ఒక్కరూ మాస్కు ధరిం చి భౌతిక దూరం పాటించాలని పంచాయతీ కార్య ద ర్శి సరోజ భాయ్ పేర్కొన్నారు కోవిడ్ అవగాహన కార్యక్రమాలను నిరంతర కొనసాగించే దిశగా వారంలో మూడు రోజుల పాటు వినూత్నంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జై శ్రీనివాస్ ఆదే శాల మేరకు నో మాస్ నో ఎంట్రీ కార్యక్రమాలు పురస్కరించుకొని మండల పరిధిలోని కీసర గ్రామంలో మంగళవారం హొటల్స్ మరియు కిరణా షాపుల యజమానులకు వాల్ పోస్టర్స్ మరియు మైక్ ద్వారా అ వగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యదర్శి సరోజ భాయ్ మాట్లాడుతూ కోవిడ్ ము ప్పు పూర్తిగా తొలగలేదని ఈ దృష్ట్యా ప్రజలంత కోవి డ్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు అలాగే జిల్లా కలెక్టర్ జై శ్రీనివాస్ ఆదేశాల మేరకు వారంలో మూడు రోజుల పాటు అ నగా సోమవారం, మంగళవారం, బుధవారం, ఈ అ వగాహన కార్యక్రమం నిర్వహించడంజరుగుతుంద న్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించకుండా ప్రభుత్వం ఇచ్చిన సడలింపు సా యాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ సుర క్షితంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వా లంటీర్లు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పా ల్గొన్నారు




ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 14, జులై 2021

# నవ భారత నిర్మాణానికి మోదీ కొత్త టీమ్

'వాజపేయి గారూ, మీరు నాకు హోదా తగ్గించారు..' అని వెంకయ్యనాయుడు 2000లో వాజపేయి తనను కేంద్ర కేబినెట్ మంత్రిగా నియమించినప్పుడు అన్నారు. వాజపేయి ఒక్క క్షణం ఆశ్చర్యపోయి. 'ఎందుకలా అనుకుంటున్నారు' అని ప్రశ్నించారు. 'ఇప్పటి వరకు నేను పార్టీలో మహామంత్రి (బిజెపిలో ప్రధాన కార్యదర్శి పదవిని మహామంత్రి అంటారు)గా ఉన్నాను. ఇప్పుడు మామూలు మంత్రినే అయ్యాను..' అని వెంకయ్య అనడంతో వాజపేయి ఆహ్లాదంగా నవ్వారు. సైద్ధాంతిక భూమికే ప్రధానంగా నిర్మితమైన భారతీయ జనతాపార్టీలో నియామకాలు ఎలా జరుగుతాయో అనడానికి వెంకయ్య రాజకీయ జీవితమే నిదర్శనం. ఒకప్పుడు వాజపేయి, అద్వాణీ పోస్టర్లు అంటించి నెల్లూరు అంతటా మైకు పట్టుకుని ప్రచారం చేసిన వెంకయ్య అంచెలంచెలుగా పైకి ఎదిగి సైద్ధాంతిక విధేయత, కష్టపడే మనస్తత్వం, వక్తృత్వ ప్రతిభ ఆధారంగా ఉన్నతస్థాయికి చేరుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నుంచి కేంద్ర కేబినెట్ మంత్రి అయిన వెంకయ్య రెండేళ్ల తర్వాత బిజెపి జాతీయ అధ్యక్షుడు అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి నిర్వహించిన వెంకయ్య మళ్లీ అద్వాణీ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టగానే ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. మోదీ సర్కార్‌లో పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార ప్రసార శాఖల్ని నిర్వహించారు. గ్రామీణ నేపథ్యం, ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని పార్టీ నిర్ణయించడంతో వెంకయ్య రాజ్యాంగపరమైన బాధ్యతలు స్వీకరించారు. అరుణ్ జైట్లీ కూడా అంతే. 1999లో బిజెపి అధికార ప్రతినిధిగా ఉన్న అరుణ్ జైట్లీ, వాజపేయి మంత్రివర్గంలో సమాచార ప్రసార శాఖ, పెట్టుబడుల ఉపసంహరణ శాఖ, ఆ తర్వాత న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాలు, షిప్పింగ్ శాఖ నిర్వహించిన తర్వాత 2002లో మళ్లీ ఏడాది పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత వాజపేయి మళ్లీ ఆయనను పిలిచి కేంద్రమంత్రివర్గంలోకి తీసుకున్నారు. మోదీ తొలి మంత్రివర్గంలో ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేసినప్పుడు సీనియర్ మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జవదేకర్ లని తొలగించడం పట్ల మీడియాతో పాటు అనేకమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే బిజెపి చరిత్ర కానీ, సంప్రదాయం కానీ తెలిసిన వారికి అది పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. బిజెపిలో వ్యక్తులు ముఖ్యం కాదు. ఎప్పటికప్పుడు కొత్తవారికి అవకాశాలనివ్వాలని, క్రింది స్థాయి నుంచి వచ్చిన నాయకులకు స్థానం కల్పించాలని, ప్రతిభ, కష్టపడే తత్వం ఆధారంగా వారికి గుర్తింపునీయాలని బిజెపిలో నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. సీనియర్లను, రాష్ట్రాల్లో చాలా కాలం పనిచేసి పార్టీని నిర్మించిన వారిని కూడా బిజెపిలో మరిచిపోయే అవకాశం ఏ మాత్రం లేదు. రాజస్థాన్‌లో పార్టీని నిర్మించి బలోపేతం చేసిన మాజీ ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ షెఖావత్‌ని వాజపేయి హయాంలో ఉపరాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. కైలాష్‌పతి మిశ్రా, మదన్ లాల్ ఖురానా లాంటి వారిని గవర్నర్లుగా నియమించారు. మోదీ కూడా అదే మార్గాన్ని అవలంబించి పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన వారిని, సీనియర్లను గవర్నర్ పదవుల్లో నియమించి వారు గతంలో చేసిన సేవలను గౌరవించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, తెలంగాణ గవర్నర్ తమిళసై, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, గోవా గవర్నర్ శ్రీధరన్ పిళ్లై, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ తదితరులంతా ఒకప్పుడు తమ తమ రాష్ట్రాల్లో బిజెపి అధ్యక్షులుగా ఉన్నవారే. తాజాగా మిజోరం గవర్నర్ అయిన హరిబాబు కూడా ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షుడుగా చాలాకాలం బాధ్యతలు నిర్వర్తించారు. అంతేకాక గతంలో అనుసరించిన సంప్రదాయం ప్రకారమే బిజెపిలో చాలాకాలం కీలక సేవలందించిన కల్యాణ్ సింగ్, కల్‌రాజ్ మిశ్రా, వఝుభాయి వాలా, భగత్‌సింగ్ కోషియారీ, ఆనందీ బెన్ పటేల్ తదితరులకు గవర్నర్ పదవులు దక్కాయి. ఇప్పుడు వారి బాటలో తావర్ చంద్ గెహ్లాట్ కూడా ఉన్నారు. సీనియర్లను సముచిత రీతిలో గౌరవిస్తూనే కాలానుగుణంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా కొత్త వారికి అవకాశం కల్పిస్తూనే, సామాజిక సమతుల్యాన్ని పాటిస్తూనే, భారతదేశాన్ని అత్యాధునికమైన, అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ దేశాల సరసన నిలబెట్టాలనే మోదీ లక్ష్యానికి అనుగుణంగానే ఈ కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగిందని చెప్పక తప్పదు. ఈ మంత్రివర్గాన్ని రూపొందించేందుకు మోదీ దాదాపు రెండు నెలలకు పైగా సమాలోచనలు జరిపారు. మంత్రుల పనితీరును శాస్త్రీయంగా సమీక్షించారు. ఒక్కొక్క మంత్రినీ పిలిచి మాట్లాడారు. ఎంపీలందర్నీ పిలిచి వారి శక్తి సామర్థ్యాలను అంచనావేసే ప్రయత్నం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా, హోంమంత్రి అమిత్ షా, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు అనేకమంది పార్టీ నేతలతో చర్చించారు. భారతదేశ చరిత్రలో ఇంత ప్రజాస్వామికంగా, ఇంత శాస్త్రీయంగా మంత్రివర్గాన్ని రూపొందించిన దృష్టాంతాలు గతంలో చాలా తక్కువేనని చెప్పవచ్చు. మోదీ పూర్తిగా వినూత్నమైన కేబినెట్‌ను నిర్మించారు. అదే సమయంలో మారుతున్న సమాజ అవసరాలు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన ప్రతిభకు పెద్ద పీట వేశారు. అలా అని పార్టీకి సేవ చేసిన వారిని, సీనియర్ లను ఆయన ఏ మాత్రం విస్మరించలేదు. ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉన్న నలుగురు ఇప్పుడు మోదీ కేబినెట్‌లో ఉన్నారు. ఒకప్పుడు యువమోర్చా అధ్యక్షులుగా ఉన్న కిషన్ రెడ్డి, అనురాగ్ ఠాకూర్‌లు కేంద్ర కేబినెట్‌లో స్థానం పొందుతారని ఎవరైనా ఊహించారా? ఇప్పుడు మోదీ కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉంటే వారిలో అయిదుగురికి కేబినెట్ హోదా కల్పించారు. 12 మంది ఎస్‌సి వర్గానికి చెందిన మంత్రులు ఉంటే ఇద్దరికి కేబినెట్ హోదా ఇచ్చారు. 8 మంది ఎస్‌టి మంత్రులు ఉంటే వారిలో ముగ్గురికి కేబినెట్ హోదా లభించింది. సమాజంలో ఒకప్పుడు అస్పృశ్యులుగా ముద్రపడ్డ మాదిగ, చమార్, మహర్, అరుంధతియార్ వంటి అనేక నిమ్నకులాలు? బీ గోండులు, సంతాల్‌లు, ముండాలు వంటి ఆదివాసీ తెగలకు చెందిన వారు ఇవాళ మోదీ కేబినెట్‌లో కీలక స్థానంలో ఉన్నారు. గతంలో ఏ ప్రధానమంత్రీ నియమించని విధంగా 11 మంది మహిళలు కేంద్ర మంత్రిమండలిలో ఉండగా, వారిలో నలుగురు కేబినెట్ హోదాలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కుళ్లు రాజకీయాలకు, సమాజంలో ఉన్న అవలక్షణాలకు, రెడ్ టేపిజంకు భిన్నంగా ప్రభుత్వాన్ని పనిచేయించాలన్నదే మోదీ ప్రధాన ఉద్దేశం. అలాంటి లక్ష్యాలను నిర్దేశించినందువల్లే ఇవాళ మోదీ ప్రభుత్వంలో లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు గడువుకు ముందే పూర్తవుతున్నాయి. ఇంకా వేగంగా పనిచేసే ఉద్దేశంతో మోదీ ఈ కొత్త కేబినెట్‌ను రూపొందించారన్న విషయం స్పష్టం అవుతోంది. నవభారత నిర్మాణానికి మోదీ కొత్త టీమ్ మరింత ఉత్తేజకరంగా తోడ్పడుతుందనడంలో సందేహం లేదు.

# మహనీయులని స్మరిద్దాం!

మహాత్మా గాంధీ తన ఆత్మకథలో తన బలహీనతలనిగురించి వివరించారు. ప్రతి మనిషిలో కొన్ని బలాలు, మరికొన్ని బలహీనతలు ఉంటాయి. ఒక మనిషి తనకున్న బలహీనతలని ఏ విధంగా అధిగమించాడనే విషయంపైనే అతని విజయం ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క జీవిత చరిత్రలోఇదే ముఖ్యమైన విషయం. ఆ వ్యక్తి యొక్క ఆలోచనలు సమాజానికి ఏ మేరకు ఉపయోగపడ్డాయో అనేది కూడా కీలక విషయంగా చెప్పుకోవాలి. మహనీయుల గురించి సమాచారం తెలుసుకోవాలంటే మనకి వికీపీడియాలో దొరుకుతుంది. ఇందులో పూర్తిసమాచారం దొరకకపోయినామనకి కొంత అవగాహన కలుగుతుంది. అయితే గొప్పగొప్ప వ్యక్తుల యొక్క వ్యక్తిత్వాన్ని వికీపీడియాలో దొరికే సమాచారం ఆధారంగాఅంచనా వేయలేము. దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేశారు. వారిలో కొందరు పేరు ప్రతిష్టలు ఆశించలేదు. మరికొందరి చరిత్ర రికార్డ్ అవ్వలేదు. ఇంకొందరికితగిన గౌరవం దక్కలేదు. నిన్నమొన్నటి వరకు సావిత్రి బాయి పూలే గురించి బాహ్య ప్రపంచానికి పెద్దగా తెలియదు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ కి కూడా 1990 తర్వాతే గుర్తింపు వచ్చింది. భారత దేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయితపైడిమర్రి వెంకట సుబ్బారావుకి సరైన గుర్తింపు లభించలేదు. చరిత్రలో ఎందరో బహుజన వైతాళికులు గొప్ప గొప్పపనులు చేశారు. వీరి చరిత్ర పెద్దగా రికార్డ్ అవ్వలేదు. దేశానికి అనేకమందిముస్లిం యోధులు తమ అమూల్యమైన సేవలు అందించారు. ప్రముఖ రచయిత సయ్యద్ నజీర్ అహ్మద్ అనేకమంది ముస్లిం యోధుల గురించి రాసారు. ఇటీవల ఆయన దేశ తొలితరం ఉపాధ్యాయిని షేక్ ఫాతిమా బేగం గురించి రాశారు. కథ, కవిత, నవల తదితర ప్రక్రియలకి ఎక్కువగా పురస్కారాలు ఇస్తుంటారు. వీటిపై తరచుగా పోటీలు నిర్వహిస్తుంటారు. సాహిత్యంలో అన్ని ప్రక్రియలు ముఖ్యమైనవే. అయితే జీవిత చరిత్రలు రాసేటప్పుడు రచయిత కొంత అదనపు శ్రమ తీసుకోవాలి. సమాచారం కచ్చితంగా ఉండాలి. ఫోటోల సేకరణ మరొక ఎత్తు. జీవిత చరిత్రలలో సృజనాత్మకత తక్కువగా ఉండదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. జీవిత చరిత్ర అనేది రాబోయే తరాలకిఆదర్శంగా ఉంటే చాలు. విద్యార్థులకి స్ఫూర్తిదాయకంగాఉండాలి. అనేకమంది గొప్పవారు కూడా వారికంటే ముందుతరంలో ఉన్న గొప్పవారి గురించి చదివి స్ఫూర్తి పొందినవారే. ఇటువంటి స్ఫూర్తి నేటి తరాలకు అవసరం. అందుకు జీవిత చరిత్రలని రాసేవారిని ప్రోత్సాహించాలి. వారికి తగు రీతిలో గౌరవాన్ని ఇవ్వాలి. లేనట్లయితే గాంధీ కంటే గాడ్సే గొప్పవాడని నమ్మే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. స్వాతంత్రం వచ్చి వచ్చే ఏడాదికి 75 ఏళ్ళు అవుతుంది. దేశంలో ఎంతో మంది మహనీయులు,సంఘ సంస్కర్తలు, గొప్ప రచయితలు, శాస్త్రవేత్తలు జన్మించారు. వీరిలో కొందరికే తగిన గౌరవం లభించింది. చరిత్ర విస్మరించిన గొప్పవారిని స్మరించుకోవడానికి ఇంతకంటే మంచి సందర్భం మరొకటి ఉండదు. అందుకోసంజీవిత చరిత్రల రచయితలని ప్రోత్సాహించాలి. మహనీయుల పేరుతో పురస్కారాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలుఅమలు చేస్తున్న పథకాలకి వారి పేర్లు పెట్టాలి. మహనీయుల జీవిత చరిత్రలని విద్యార్థులకి ఉచితం గా అందించాలి. అప్పుడే వారికి మనం ఘనమైన నివాళి అర్పించినట్లౌతుంది.

**యం. రామ్ ప్రదీప్**
**తిరువూరు,9492712836**

# నదీ జలాల రావణ కాష్టం కేంద్రం పుణ్యమే

రాష్ట్ర విభజన చట్టంసెక్షన్ 85 (1) ప్రకారం రెండు రాష్ట్రాలు అవతరించిన 60 రోజుల లోపల గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వుంది. గోదావరి, కృష్ణా నదులపై గల ప్రాజెక్టుల ఆపరేషన్‌కు చెందిన అడ్మినిస్ట్రేషన్ రెగ్యులేషన్ మైన్‌టైన్ కోసం బోర్డులను ఏర్పాటు చేసి నోటిఫై చేయవలసి వుంది. ఇంత వరకు ఈ నదీ యాజమాన్య బోర్డులను కేంద్రం నోటిఫై చేయలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం ఈ దశకు చేరడానికి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం కట్టుకున్న పుణ్యం ఎక్కువగా వుంది. రాష్ట్ర విభజన చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసి వుంటే ఈ ఉద్రిక్తతలు ఇంత మోతాదులో వుండేవి కావు. గోదావరి కృష్ణా నదీ జలాల పంపిణీ ప్రాజెక్టుల నిర్వహణ తదితర వివాదాంశాలపై రాష్ట్ర విభజన చట్టంలో ఎట్టి అరమరికలు లేకుండా స్పష్టత వుంది. కాని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నాటి నుండి ఉద్దేశ పూర్వకంగానే రెండు రాష్ట్రాల మధ్య ఒక్క సాగునీటి ప్రాజెక్టుల అంశంలోనే కాకుండా ఇతర పలు అంశాలను నానబెడుతూ చిచ్చు రగుల్చుతోంది. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్లు 84, 85, 86 తో పాటు 11వ షెడ్యూల్ లో గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు, వాటి విధుల గురించి స్పష్టత ఇచ్చారు. సెక్షన్ 85 (1) ప్రకారం రెండు రాష్ట్రాలు అవతరించిన 60 రోజుల లోపల గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వుంది. గోదావరి, కృష్ణా నదులపై గల ప్రాజెక్టుల ఆపరేషన్‌కు చెందిన అడ్మినిస్ట్రేషన్ రెగ్యులేషన్ మైన్‌టైన్ కోసం బోర్డులను ఏర్పాటు చేసి నోటిఫై చేయవలసి వుంది. అంటే చట్టబద్ధత కల్పించ వలసి వుంది. అంతేగాని ఏ రాష్ట్రమైనా అభ్యంతరం చెబితే నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని చట్టం లోని ఏ సెక్షన్ లోనూ లేదు. కాని తెలంగాణ అడ్డు చెబుతూ వుందని ఇంత వరకు ఈ నదీ యాజమాన్య బోర్డులను కేంద్రం నోటిఫై చేయలేదు. ఏడేళ్లు గడచి పోతున్నా కేంద్ర ప్రభుత్వం ఈ వివాదాలకు చట్ట పరంగా తెర దించేందుకు రెండు యాజమాన్య బోర్డులను ఎందుకు నోటిఫై చేయలేదు? బోర్డుల పరిధి నిర్ణయించనందున సెక్షన్ 85(3)లో పేర్కొన్న ముఖ్యమైన అంశాన్ని అయాచితంగా త్రిశంకుస్వర్గం లోనికి నెట్టేశారు. సెక్షన్ 85 (2) ప్రకారం గోదావరి యాజమాన్య బోర్డును తెలంగాణ లోనూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ లోనూ ఏర్పాటు చేయవలసి వుంది. ఇప్పటికీ రెండు బోర్డులు హైదరాబాద్ లోనే వున్నాయి. ఇటీవల కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు అంగీకారం కుదిరినా కృష్ణా నదికి ఎటువంటి సంబంధం లేని వైజాగ్ లో ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణా జలాల్లో న్యాయ పరమైన వాటా లేదని ఆందోళన చేస్తున్న రాయలసీమ వాసులకు వైజాగ్ లో నెలకొల్పేందుకు తీసుకున్న నిర్ణయం పుండుపై కారం రాసినట్లయింది. మరో ముఖ్యమైన అంశమేమంటే రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 (3) మేరకు గోదావరి కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు స్వయం ప్రతిపత్తి సంస్థలు (అటానమస్ బాడీలు) గా కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుండి కేంద్రం జారీ చేసే ఆదేశాలు అమలు చేయవలసి ఉంది. సెక్షన్ 85 (3)లో బోర్డులు అటానమస్ బాడీలుగా పేర్కొన్నారే గాని ఎక్కడ కూడా కేంద్రం నోటిఫై చేసిన తర్వాత స్వయంప్రతిపత్తి గల సంస్థలుగా వుంటాయని పేర్కొనలేదు. మరో ఆశ్చర్యకరమైన అంశమేమంటే సెక్షన్ 85 (7) మేరకు కేంద్ర బలగాలను యాజమాన్య బోర్డులకు రక్షణగా ప్రాజెక్టుల వద్ద కేంద్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు? తెలంగాణ ఎలాగూ మొండిగా వెళుతోంది. తుదకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వివాదం ముదిరిన తరువాత ఇటీవల ఒక లేఖలో పేర్కొన్నది. మొన్న వైసిపి నేత విజయసాయిరెడ్డి కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటి వైసిపి ప్రభుత్వం ఇంతవరకు



సెక్షన్ 85 (7)ను విస్మరించాయి. ప్రాజెక్టుల వద్ద తమ తమ పోలీసు బలగాలను మోహరించడంలో చూపుతున్న చొరవ చట్ట పరంగా వున్న అవకాశాన్ని ఉపయోగించుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ చూపలేదు. గోదావరి కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు రోజువారీ రెండు నదులపై గల రిజర్వాయర్ల అజమాయిషీ సందర్భంగా సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ రక్షణ కలిగి వుండాలని సెక్షన్ 85(7) చెబుతోంది. సెక్షన్ 85(1) మేరకు నోటిఫై తో సంబంధం లేకుండా ఈ సెక్షన్ అమలు చేయవచ్చు. ఏడేళ్లు గడచి పోయినా కేంద్రం ఈ సెక్షన్ ను అమలు చేయలేదు. ఈ ఏడేళ్ల కాలంలో రెండు దఫాలు ఇరు రాష్ట్రాల పోలీసులు ప్రాజెక్టుల వద్ద మోహరించినా కేంద్రం చోద్యం చూస్తున్నదే తప్ప చట్టపరంగా వున్న వెసులుబాటును ఉపయోగించి కేంద బలగాలను ఎందుకు మోహరించడం లేదు? అంతేకాదు. సెక్షన్ 85 సబ్ సెక్షన్ (8)(2) కూడా నదీ జలాల పంపిణీ గురించి స్పష్టత ఇచ్చింది. ఈ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గాని కేంద్ర మంత్రి షెకావత్ గాని ఈ అంశాల్ని పరిగణన లోనికి తీసుకోవడం లేదు. ఈ సెక్షన్ ఏం చెబుతుందంటే 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 కింద నియమింప బడిన ట్రిబ్యునల్ తీర్పు అమలులో వుంటే దాని మేరకే ఆయా రాష్ట్రాలకు నదీ జలాలను పంపిణీ చేయవలసి వుంది. ఇదే అంశాన్ని 11వ షెడ్యూల్‌లో పొందు పరిచారు. అంటే కృష్ణా నదీ జలాలకు చెందిన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు గోదావరికి చెందిన గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ఇప్పుడు అమలులో వున్నాయి. కాగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 కూడా ఈ అంశంలో స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర విభజన నాటికి ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరగకుండా నీరు మిగిలి వుంటే రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని నీటి ఎద్దడి రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య ప్రోటోకాల్ నిర్ణయించాలని వుంది. ఇక్కడ గమనంలోనికి తీసుకోవలసిన అంశమేమంటే బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చిన్న నీటి వనరులతో సహా పంపకం చేసింది. ఆ మేరకే ఆంధ్రప్రదేశ్‌కు 512 టియంసి లు తెలంగాణకు 299.99 లుగా వున్నాయి. రాష్ట్ర విభజన చట్టంలో నదీ జలాల పంపిణీ గురించి ఇంత స్పష్టత వుంది. విద్యుదుత్పత్తి చేయడానికి సంబంధించి 11వ షెడ్యూల్‌లో స్పష్టత వుంది. నీటి కొరత ఏర్పడిన రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి కన్నా సాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటికి ఇబ్బందులు వుంటే సాగునీటికి రెండవ ప్రాధాన్యత ఇవ్వాలని వివరంగా పేర్కొన్నారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో నదీ యాజమాన్య బోర్డులతో నిర్వర్తించ వలసి వుండగా గాలికి వదలి పెట్టింది. గత అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సుప్రీంకోర్టులో వున్న కేసు వెనక్కి తీసుకొంటే కృష్ణా నదీ జలాల తిరిగి పంపిణీకి కేంద్ర మంత్రి షెకావత్ మాట ఇచ్చారని, ఆ మేరకు కేసు వెనక్కి తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. న్యాయ పరంగా ఇది ఎలా చెల్లుబాటు అవుతుంది? ప్రస్తుతం బచావత్ ట్రిబ్యునల్ అవార్డు అమలులో వుంది. పైగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు 2013లో వెలువడగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి నోటిఫై కాకుండా స్టే తెచ్చింది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రస్తుతం త్రిశంకుస్వర్గంలో వుంది. తెలంగాణ తన కేసు వెనక్కి తీసుకున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేసిన కేసు, తదుపరి ఆంధ్రప్రదేశ్ వేసిన కేసు సుప్రీంకోర్టులోనే వున్నాయి. ఇవి తేలే వరకు వేచి వుండకుండా తెలంగాణ కేసు వెనక్కి తీసుకున్నంత మాత్రాన మూడవ ట్రిబ్యునల్‌ను కేంద్రం ఎలా నియమిస్తుంది? ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటి వరకు నదీ జలాల వివాదాల అంశంలో కోర్టుల మెట్లెక్కకుండా సామరస్యం పాటిస్తూ వుంటే... మూడవ ట్రిబ్యునల్ నియమించే అవకాశం తోసిపుచ్చలేము. ఈ అంశం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి కేంద్రానికి లేఖ రాశారు. దానివలన ప్రయోజనం లేదు. ఇక్కడ గమనించవలసిన అంశమేమంటే గత అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపాదన చేసినప్పుడు కేంద్ర మంత్రి కేసు వెనక్కి తీసుకుంటే ట్రిబ్యునల్ నివేదించుతామని చెప్పిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏమన్నారు? అప్పుడే డిసెంట్ నోట్ పెట్టారా? రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు చెందిన మినిట్స్ బహిర్గతం చేయవలసి వుంది.



## 64వ డివిజన్ లో గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమం

**కండ్రిక, బోస్ నగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన**

**ప్రజాసమస్యల పరిష్కారానికే వార్డు పర్యటనలు: మల్లాది విష్ణు**

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: నగర సర్వతోముఖాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 64 వ డివిజన్ లో ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ శ్రీమతి యరగొర్ల తిరుపతమ్మ తో కలిసి %చీూజ% బోస్ నగర్, కండ్రిక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీధులలో పారిశుధ్యం అధ్వానంగా ఉండటంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు తొలగించి, సైడ్ డ్రెయిన్ లలో పూడిక తీయించాలని అధికారులను ఆదేశించారు. పార్కులు, అంగన్వాడీ భవనాలు, ఆరోగ్య కేంద్రాల ప్రహరీల ఎత్తు పెంచి ఆవరణలో మొక్కలు పెంచాలని సూచించారు. మంచినీటి కుళాయిలకు ఎక్కడికక్కడ ట్యాప్ లను బిగించి నీటివృథాను అరికట్టాలని ఆదేశించారు. వార్డు సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. వీఎంసీ, కార్పొరేటర్, సచివాలయ వ్యవస్థ సమన్వయంతో ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ14, 15 వ ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సద్వినియోగం చేసుకుంటూ నియోజకవర్గ ప్రగతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశిష్ట కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సెంట్రల్ నియోజకవర్గంలోని కాలనీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మరోవైపు 64వ డివిజన్ పరిధిలోని 3 పార్కుల సుందరీకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. త్వరలోనే డివిజన్ ను ఒక మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దుబోతున్నట్లు శ్రీ మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్రీరాములు, జిల్లేల్ల శివ, అక్కిశెట్టి నారాయణ, ఎస్.కే.ఇస్మాయిల్, విమల చిన్నారి, లత, దేవిరెడ్డి సంజీవరెడ్డి, సాదం శ్రీను, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగానే పన్ను విధానం: మంత్రి వెల్లంపల్లి

**సమస్యల తక్షణ పరిష్కారం కోసం పర్యటన**

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలను భయపెట్టేందుకు కావాలనే రాజకీయ పార్టీలు పన్ను విధానంపై దుష్టప్రచారం చేస్తున్నారని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి, నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, 39 వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రఘువ మరియు అధికారులతో క్వారీ సెంటరు (కుమ్మరిపాలెం రోడ్ రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్) సంజయ్ గాంధీ కాలనీ, కామకోటినగర్, గుప్తా సెంటరు తదితర ప్రాంతాలు పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజి సమస్య పరిష్కారించాలని పబ్లిక్ హెల్త్ మరియు నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. పశ్చిమ లోని 22 డివిజన్లు మోడల్ డివిజన్లు గా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ లో భాగంగా మహిళలకు మూడు రకాల డస్ట్ బిన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే గద్దె కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే పన్ను విధానంపై దుష్టప్రచారం చేస్తూ, ప్రజలను భయందోళనకు గురిచేస్తున్నారన్నారు. ఎవరికి, ఎటువంటి ఇబ్బంది లేని పన్ను విధానం అమలు చేయడం జరుగుతుందన్నారు. స్లాబ్ ప్రకారమే పన్ను ఉంటుందన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. పన్ను విధానంలో లోపాలను సరిచేయడంతో పాటు పారదర్శకంగానే పన్ను విధానం ఉంటుందన్నారు.

కేంద్రంతో జతకట్టిన జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ కేంద్రాన్ని



ప్రశ్నించాలన్నారు. మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో తమిళనాడు, కేరళ, మహారాష్ట్రా వంటి చాలా రాష్ట్రాలల్లో పన్ను విధానం అమలు జరుగుతుందని, ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు గమనించాలని నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి. విజయవాడ అభివృద్ధికి సీఎం నిధులు కెటాయించడంలో నగరం అభివృద్ధిపధంలో దూసుకు వెళ్లుతుందన్నారు. పర్యటనలో వైసీపీ శ్రేణులు, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

# రహదారిపై నీళ్ళ బావులు... ఆదమరుపుగా ఉంటే అంతే సంగతులు




కంచికచర్లజులై13ప్రజాపాలన:మండల కేంద్రమైన కంచికచర్ల నుండి వీరులపాడు మండలం పెద్దాపురం వెళ్లే రహదారి లోతయిన గుంతలతో అధ్వాన స్థితికి చేరుకొని ప్రయాణం కష్టతరంగా మారింది. ద్విచక్రవాహనాలు, కార్లు, లారీలు, బస్సులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రత్యక్ష నరకం కళ్లముందు కనిపిస్తుంది. కంచికచర్ల నుండి పెద్దాపురం వరకు సుమారు 20 కిలోమీటర్ల నిడివిగల ఈ ఆర్ అండ్ బీ రహదారి గత సంవత్సరన్నర కాలంగా పూర్తిగా పాడయింది. రహదారిపై ఎక్కడ చూసినా రెండు అడుగుల లోతు గుంతలతో పూర్తి శిథిలావస్థకు చేరింది. ఈ మార్గంలో ప్రయాణించే వ్యక్తులు అనేకమంది రహదారి గుంటల్లో పడి గాయాలపాలైన సందర్భాలు అనేకం. ద్విచక్ర వాహనాల పైనుండి పడి ప్రాణాలు సైతం పోగొట్టుకున్నా ర%శీ%టే ఆశ్చర్యం కలగక మానదు. ప్రస్తుతం వేసవి కాలం ముగిసి వర్షాకాలం వచ్చింది. కానీ కంచికచర్ల నుండి పెద్దాపురం మీదుగా తెలంగాణ రాష్ట్రం వైపు వెళ్తున్న రహదారి అభివృద్ధికి నోచుకోక అధ్వాన స్థితికి చేరుకుని, ఎవరి కన్నబిడ్డ ఎక్కెక్కి ఏడవడానికి అన్న చందంగా తయారైంది. రెండు మండలాలను ఏకం చేసే ఈ రహదారి మరింత అధ్వానంగా తయారయింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా కనీస మరమ్మతు లకు కూడా నోచుకోకపోవడంతో ప్రమాదాలకు ఆలవాలంగా మారింది. ప్రజలు, వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్న ఈ రహదారి, మరమ్మతులకు అనువైన వేసవికాలం ముగియడంతో గతుకుల అవస్థలు ఇంకా ఎన్నాళ్లో అన్న విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. కంచికచర్ల నుండి పెద్దాపురం వెళ్లే రహదారి అభివృద్ధి పరిచేందుకు 18 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని గత సంవత్సరం అక్టోబర్ 28 వ తేదీన సాక్షాత్తు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్మోహనరావు పాత్రికేయుల సమావేశంలో ప్రకటించారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేసే రహదారి అద్వానంగా ఉన్న విషయం వాహనదారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులుప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ముఖ్య మంత్రి రహదారి అభివృద్ధికి 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం అనేక గ్రామాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకంతో పాటుశాసనసభ్యులకు సత్కారాలు లభించాయి. రహదారి నిర్మాణం ప్రకటన రాగానే ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నో ఏళ్లుగా గుంతలమయంగా ఉన్న రహదారి బాగుపడుతుందని ఎంత ఆశ పడ్డారు కానీ వారి ఆశలు అడియాసలయ్యాయి. రహదారులు, భవనాల శాఖలకు చెందిన ఈ రహదారి కనీసం వార్షిక నిర్వహణకు నోచుకోకపోవడంతో వీరులపాడు మండలంలోని జుజ్జూరు, అల్లూరు పెద్దాపురం గ్రామాలలో రహదారి సహజసిద్ధమైన రూపును కోల్పోయింది. వర్షం పడిన సమయంలో రహదారిపై బావులు తవ్వారా అనేలా పెద్ద పరిమాణంలో ఏర్పడిన గుంటలు నీటితో నుండి వాహనదారులకు భయోత్పాతాన్ని కలిగిస్తున్నాయి. కంచికచర్ల నుండి పెద్దాపురం వరకు పలు గ్రామాలలో ఏర్పడిన గుంటలు, రోడ్డు కోత, తదితర అంశాల కారణంగా వర్షాలు పడినపుడు అవి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ ప్రాంతానికి కొత్తవారు ఈ మార్గంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తే ఖచ్చితంగా వాహనాలు జారిపడి గాయాలపాలు కావాల్సిందే. మూడు నాలుగేళ్లుగా నూతన రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినప్పటికీ రహదారి నిర్మాణం పనులు ముందుకు సాగడం లేదు. తాత్కాలిక మరమ్మతులు కోసం కనీస మొత్తాలు సైతం విడుదల చేయడం లేదు. ఫలితంగా పలు ప్రధాన రహదారులతో పాటు, రెండు మండలాలలో ప్రధాన గ్రామాలను అనుసంధానం చేసే రహదారి అత్యధికశాతం రూపురేఖలు కోల్పోయాయి. గడచిన ఏడాదికురిసిన వర్షాలు, వరదల కారణంగా అంతంత మాత్రం గా ఉన్న రహదారులు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయి. కంచికచర్ల పట్టణంలో నెహ్రూ సెంటర్ మొదలుకొని భావన థియేటర్ వరకు రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతూ ద్విచక్ర వాహన దారులకు ప్రాణసంకటంగా మారింది. గత వర్షాకాల సమయంలో రహదారిపై మోకాలు లోతు నీరు నిలిచి ఉన్న సంఘటన దృష్ట్యా గోతులు ఏర్పడి అతిప్రమాదకరంగా ఉన్నప్పటికీ మళ్లీ వరదలు వచ్చే సమయం ఆసన్నమైనా అధికారులు, పాలకులు దృష్టి సారించటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలకు మాత్రం ప్రభుత్వం ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తోందని, రహదారుల విషయం ఎందుకు పట్టించుకోదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొద్ది నెలల క్రితం ఒకటి రెండు చోట్ల తేలికపాటి మరమ్మతులు చేసినా అవి మూన్నాళ్ల ముచ్చటే అన్న చందంగా మారాయి. ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉన్న నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు వచ్చే పరిస్థితి కన్పించడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సీఎఫ్ఎంఎస్ విధానంలో పనులు చేసినా బిల్లులు వస్తాయో లేదో అన్న కారణంతో కాంట్రాక్టర్లు వెనకడుగు వేసమస్తేస్తున్నారు. బిల్లుల విషయంలో గుత్తేదారుల్లో నెలకొన్న భయంతో ప్రభుత్వం పనుల నిమిత్తం నిధులు కేటాయించినా చేసేందుకు ముందుకు వస్తారనే విషయం అనుమానంగానే ఉందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు శ్రద్ధ పెట్టి కంచికచర్ల పెద్దాపురం అండ్ బి రహదారిని అభివృద్ధి చేసి మేలు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీజేపీ రాష్ట్రీయ సదస్యతా అభియాన్ సభ్యునిగా మన్నె



వత్సవాయి న్యూస్:జులై13 (ప్రజాపాలన ప్రతినిధి) వత్సవాయి మండలము మంగొల్లు గ్రామ వాస్తవ్యులు మన్నె శ్రీనివాసరావుని రాష్ట్రీయ సదస్యతా అభియాన్ సభ్యునిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాల్య స్వయం సేవక్ గా ఆర్.ఎస్.ఎస్ ప్రేరణ పొందిన మన్నె శ్రీనివాసరావు గతంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, విజయవాడ పార్లమెంటు ఇన్చార్జ్ గా, కృష్ణా జిల్లా భారతీయ జనతాపార్టీ ప్రదాన కార్యదర్శి గా, జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ గా, కృష్ణా జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షునిగా అనేక బాధ్యతలు నిర్వహించారు. తనను ఈ పదవిలో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజుకి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శ్రీ వేటుకూరి సూర్యనారాయణరాజుకి, జిల్లా అధ్యక్షుడు బబ్బురి శ్రీరాంకి, దన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుతానని పార్టీని బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. మన్నె శ్రీనివాసరావుని జగ్గయ్యపేట నియోజకవర్గం నాయకులు కీసర రాంబాబు, సయ మంతుల జాలయ్య కొడాలి అపర్ణ , అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్ , లంకెల మల్లారెడ్డి, భూక్యా రవినాయక్, దామల ప్రసాద్, షేక్ నాగులు మీరా,కమతం వెంకట నారాయణ .మన్నెం మురళి, పొందూరు లక్ష్మణరావు , కాకాని వెంకటేశ్వరరావు, పగడాల శ్రీనివాసరావు, నాయుడు,బూదాటి కృష్ణా రెడ్డి,పిల్లం కోటయ్య, కల్లూరి శ్రీవాణి,వంగవీటి రంగారావు అన్నెపాగ కిషోర్,గోలి రాఘవ గారు, వేదా సుబ్రహ్మణ్యం,చింతా గోపాలరావు తదితరులు అభినందించారు.

## 14న పోలవరానికి జగన్



ఏలూరు: సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 14న పోలవరం రానున్నారు. ఉదయం పది గంటలకు తాడేపల్లిలోని తన ఇంటి నుంచి బయలుదేరి హెలీకాప్టర్ ద్వారా 11 గంటలకల్లా పోలవరం చేరుకుంటారు. ప్రాజెక్టు పనులను పరిశీలించి మధ్యాహ్నం 12 గంటలకు అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:20 గంటలకు పోలవరం నుంచి హెలికాప్టర్ ద్వారా తన ఇంటికి చేరుకుంటారు.



## నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్.రవీంద్రనాథ్

తూర్పుగోదావరి జిల్లా నూతన ఎస్పిగా శ్రీ.ఏమ్ రవీంద్రనాథ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సుదీర్ఘకాలం యస్పిగా పనిచేసిన నయిమ్ అస్మీ గ్రేహౌండ్స్ బదిలీ కావటంతో క్రిష్టా జిల్లా యస్పిగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చిన రవీంద్రనాథ్ బాబు మంగళవారం చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, డి .జి పి కు ప్రత్యేఖ కృతజ్ఞతలు తెలుపుతున్నామనీ, జిల్లాలో శాంతిభద్రతల కోసం నిరంతరం కృషి చేస్తానని,ముఖ్యంగా మహిళా సమస్యలపై దృష్టి దృష్టిసారించి వారికి అండదండలుగా ఉండి న్యాయం చేయటానికి కృషి చేస్తాననిమావోయిస్టు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు. నూతన యస్పిగా చార్జ్ తీసుకున్న రవింద్రనాథ్ కు జిల్లా పోలీస్ కార్యలయ సిబ్బంది పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అడ్డు కాదు

**గత తెలుగుదేశం ప్రభుత్వహాయంలోనే నందిగామ నగర పంచాయతీగా ఎంతో అభివృద్ధి చెందింది:మాజీఎమ్మెల్యే:తంగిరాల సౌమ్య**

నందిగామజులై13ప్రజాపాలన: మంగళవారం ఉదయం మాజీఎమ్మెల్యే:తంగిరాల సౌమ్యతెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, దేశం పార్టీ నేతలు ఒక ప్రకటనలో మాట్లాడుతూగత మా తెలుగుదేశం ప్రభుత్వహయాంలోనే నందిగామ నందు ప్రధాన కూడలులలో బి.టి రోడ్లు మరియు నందిగామ నందు 80 % సి.సి రోడ్లు పూర్తి చేయడం జరిగినది వైసీపీ పార్టీ వారికీ ఆ అభివృద్ధి కనిపించడం లేదా?సౌమ్య అన్నారుపేద వాడికి కార్పొరేట్ లాంటి ఇంటిని ఇవ్వాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ హయాంలో 90 % పనులను పూర్తి చేసి హనుమంతపాలెం వద్ద రెడీ చేసిన జీంఁత్రీ ఇళ్లను పేదవాడికి ఇవ్వకుండా అటకెక్కించినది వైసీపీ ప్రభుత్వం కాదా?నిప్రశ్నించారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ నందు ఆశీలు వసూళ్లు గత 20 ఏళ్ళ నుంచే కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటి నుంచే ఉంది. ఇది కొత్తగా తెలుదేశంపార్టీ అధికారంలో వచ్చిన నాటినుండో లేక తెలుగుదేశం పార్టీ హయాంలో ఆశీలు వసూళ్లు అనేది మొదలు కాలేదు. తెలుగుదేశం పార్టీ ఆశీలు వసూళ్లకు వ్యతిరేఖం అని వైసీపీ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఛాంబర్ఆకామర్స్ అధ్యక్షులుయేచూరి రాముమాట్లాడుతూ గాంధీ సెంటర్ నందు పైలాన్ కు మునిసిపల్ నిధుల నుంచి సుమారు 18 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం నందిగామ అభివృద్ధా అన్నారు. కరోనా సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న గ్రామ గ్రామాన నిత్య అవసర వస్తువులు, కూరగాయలు ఇలా ప్రజల కష్టం తెలుసుకొని ముందుకు వచ్చి ప్రజలకు పంపిణి చేసిండిమెమూకాదాన్నారు. అధికారం లో ఉన్న మీరు ప్రజలకు ఏమి చేయకుండా మునిసిపల్ నిధులతో కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి తమ సొంత నిధులతో కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని ప్రచార ఆర్భాటాలు చేయటం, అసత్య ప్రచారాలు చేయడం వాస్తవం కాదా?నందిగామకు ఒక సమయానికి త్రాగునీరు ఇచ్చినపుడు,ఫాగిగింగ్ మెషిన్ ఎలా ఉంటుందో నందిగామకు పరిచయం చేసినపుడు,క్లీనింగ్ పై శ్రద్ధ పెట్టినప్పుడు, పారిశుధ్య కార్మికులు జీతాల కోసం రోడ్ ఎక్కానప్పుడు మీరు మున్సిపల్ గా తీర్చిదిద్దగలరు. మీరు చేయవల్సిన పనులు ఏమి చేయకుండా ఒక వెయ్యి మంది లేదా 500 మంది



వద్ద రోజుకి 20 లేదా పాతిక రూపాయలు వసూళ్లు చేసుకొని ఆ డబ్బులతో అభివృద్ధి చేద్దాం, మున్సిపాలిటీ చేద్దాం అనడం చాల అసంధర్బంఅన్నారు. నందిగామ నగర పంచాయతీ నందు ప్రధానంగా నీటి సమస్యలు,డ్రైనేజీ సమస్యల పై అధికార పార్టీ నాయకులు దృష్టి పెట్టండండి అంతే కానీ ఆశీలు వసూళ్ల పైన కాదు.రైతు భీమాలు ప్రతి రైతుకు రావడం లేదు, ఇళ్ళు లేవు, ఇళ్ల స్థలాలు ఎక్కడో ఊరు బయటా స్మశానల వద్ద ఉన్నాయని ఎద్దేవాచేశారు.సుబాబుల రైతులు కంటతడి పెడుతున్నారు అధికారం కోసం పాద యాత్రలు చేసిన మీరు ఇప్పుడు ఎందుకు మాట్లాడం లేదు.గడచిన 5 ఏళ్లలో తెలుగుదేశం పార్టీ వేసిన రోడ్ల మీద తిరుగుతున్నారు,వీధిదీపాల వెలుగులలో ఉన్నారుఆశీలు వసూళ్ల కాంట్రక్టు కు మున్సిపాలిటీకి 4 లక్షల రూపాయలు కట్టి ఏడాది కాలంలో ఆశీలు వసూళ్ల పై వచ్చే 80 లక్షలు లేదా కోటి రూపాయలు ఎవరి జేబులోకి వెళుతున్నాయి.నందిగామ అభివృద్ధి అంటే జామయకాలు, సోడా బండ్ల వాళ్ళ వద్ద నుంచి ,చిన్న, సన్నకారు వ్యాపారుల వద్ద నుంచి కూడా ఆశీలు వసూళ్లు చేయడమే అభివృధి అని మీరు అనుకుంటే అదిమీవిజ్ఞప్తికేవదిలేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో తెదేపానాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారాల్లేక... తీవ్ర ఇబ్బందులు

రాజమండ్రి, జూలై 13, :వైరస్ మహమ్మారి దెబ్బకు వ్యాపారాల కళ పూర్తిగా తప్పింది. నిత్యావసరాల కొనుగోలు తప్ప ప్రజలు మరి దేనిపైనా పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఆదాయాలు గత మూడు నెలలుగా భారీగా అందరికి పడిపోవడంతో కొనుగోలు శక్తి ప్రజల్లో బాగా క్షీణించింది. దాంతో మార్కెట్ లు అన్ని కళావిహీనంగానే మారిపోయాయి. కేంద్ర ప్రభుత్వం షాపింగ్ మాల్స్ పై నిషేధం సడలించినా అక్కడక్కడా వైరస్ కేసులు సంబంధిత సిబ్బందికి వెలుగు చూస్తూ ఉండటంతో అవి మూత పడిపోతున్నాయి. రాజమండ్రిలో వాల్ మార్ట్ లో ఒకరికి వైరస్ సోకడం పరీక్షలు చేస్తే పదుల సంఖ్యలో మరికొందరి సిబ్బందికి పాజిటివ్ రావడంతో మాల్ హుటాహుటిన మూసివేశారు. వాస్తవానికి సాధారణ దుకాణాల కన్నా మాల్స్ లో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా సమస్యలు తప్పడం లేదు.బట్టల దుకాణాల నుంచి ఎలక్ట్రానిక్స్ షాపు ల వరకు కొనుగోలు దారులు కనిపించడం లేదు. అరకొరగా మాత్రమే వ్యాపారాలు నడుస్తున్నాయి. కనీసం సిబ్బంది వేతనాలకు, అద్దెలకు, కరెంట్ బిల్లులకు కూడా వచ్చే డబ్బులు చాలడం లేదని పలువురు వ్యాపారులు వాపోతున్నారు. దీనికి తోడు వైరస్ భయం వెంటాడుతుంది. కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ఉండటంతో షాప్ లు తీయాలా మూయాలో తెలియక అయోమయంలో ఉన్నారు వ్యాపారులు.బేరాలు లేవని మొత్తం షాప్ లు బంద్ చేస్తే మొత్తం రొటేషన్ పోతుందని ఆందోళన చెందుతున్నారు. మరోపక్క వ్యాపారాలు సక్రమంగా లేకపోవడంతో జీతాలు చెల్లించలేక చాలామంది ఉద్యోగులను తొలగిస్తున్నారు. దాంతో ఉపాధి కోల్పోయినవారు కొత్త ఉద్యోగాలు దొరక్క ఉన్న ఉద్యోగం కోల్పోయి అల్లాడుతున్నారు. ఇక సెలూన్స్ షాప్ లవారు ఇదేపరిస్థితి ఎదుర్కొంటున్నారు. పని చేస్తే వైరస్ భయం చేయకపోతే రోజు గడవని పరిస్థితి తో దిక్కుతోచని స్థితి లో ఉన్నారు.

# తమ్ముళ్లలో పెరుగుతున్న ధిక్కార స్వరం

విశాఖపట్టణం, జూలై 13,:తెలుగుదేశం పార్టీలో ఎన్నడూ చూడని సన్నివేశాలు ఇపుడు కనిపిస్తున్నాయి. ఒకపుడు చంద్రబాబు మాటే శిలాశాసనం. ఆయన ఏది చెబితే అదే ఫైనల్. చంద్రబాబు మాటను జవదాటాలంటే అది దుస్సాహసమే. కానీ 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడి పోయిన తర్వాత పార్టీలో కొట్టొచ్చినట్లుగా కనిపించే మార్పు ఏంటి అంటే క్రమశిక్షణారాహిత్యం. టీడీపీలో ప్రతీ వారూ నాయకులుగా మారిపోతున్నారు. అధినాయకత్వం ఒక నిర్ణయం తీసుకుంటే దాన్ని బాహాటంగా వ్యతిరేకిస్తున్నారు. ఇపుడు విశాఖ టీడీపీలో భీమిలీ సీటు పెద్ద పేచీనే పెడుతోంది. విశాఖ జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న పాశర్ల ప్రసాద్ హఠాత్తుగా తన పదవికి రాజీనామా చేస్తామని చెప్పి అందరికీ షాక్ ఇచ్చేశారు. ఆ విధంగా ఆయన మీడియాకు ఎక్కడం వింత అయితే ఆయన్ని చంద్రబాబు నుంచి విశాఖ నాయకుల వరకూ అందరూ బుజ్జగించి దారికి తేవడం విడ్డూరం. నిజానికి టీడీపీలో ఇలాంటి సీన్లు ఎవరూ చూసి ఉండరు. కాంగ్రెస్ కల్చర్ గా వీటిని చెబుతారు. మొత్తానికి బడా నాయకులు అంతా పాశర్ల ఇంటికి వెళ్ళి నచ్చచెప్పి ఆయన రాజీనామా అస్త్రాన్ని విరమించుకునేలా చేయడంలో సక్సెస్ అయ్యారు. ఈ మధ్య భీమిలీ సీటుకు టీడీపీ తరపున ఇంచార్జిని చంద్రబాబు ప్రకటించారు. మాజీ ఎంపీపీ కోరాడ రాజబాబుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో పాశర్లకు మండుకొచ్చింది అంటున్నారు. ఆయన భీమిలీ మీద కన్నేశారు. అటు చంద్రబాబు, ఇటు నందమూరి బాలయ్యల కనుసన్నలలో ఉంటూ సీటు కోసం కాస్తా గట్టిగానే కృషి చేస్తున్నారు. సబ్బం హరి మరణం తరువాత అక్కడ ఇంచార్జిని తానే అవుతాను అని భావించారు. కానీ సడెన్ గా రాజబాబుని ప్రకటించేసరికి షాక్ తిన్న పాశర్ల హై కమాండ్ కే షాక్ ఇచ్చేశారు అంటున్నారు. తాను టీడీపీలో ఉండలేనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. టీడీపీకి ఆయువు పట్టు క్రమశిక్షణ. నిజానికి ఒక వైపు సీనియర్లు కొందరు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. జూనియర్లు కట్టు దాటుతున్నారు. కొన్ని సీట్లకు పోటీ చేయడానికి క్యాండిడేట్లు వెతుక్కోవాల్సి వస్తే మరి కొన్ని సీట్లకు మాత్రం పోటీ తీవ్రంగా ఉంది. అయినా ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉంది. ఈ లోగా ఎన్నో మార్పులు వస్తాయి. ప్రస్తుతానికి పార్టీ కార్యక్రమాలను చూడడానికి ఇంచార్జిలను నియమిస్తే ధిక్కరిస్తూ పాశర్ల లాంటి సీనియర్లు రచ్చ చేయడం తగునా అన్న మాట విని పిస్తోంది. పాశర్లను బుజ్జగించడానికి చంద్రబాబు నుంచి పెద్ద నాయకులు రంగంలోకి దిగిపోయారు అంటే పార్టీ ఎక్కడికి పోతోంది అన్న ప్రశ్న కూడా వస్తోంది. ఇవాళ ఈయన ఇలా చేస్తే రేపు మరో ఆయన ఇదే విధంగా షాక్ ఇస్తారు, ఇలా ఎంతమందిని బుజ్జగిస్తారు, పార్టీలో క్రమశిక్షణ లేకుంటే పరిస్థితి ఎలా అన్నదే అందరికీ బెంగ పట్టుకుంది. మొత్తానికి టీడీపీలో ఎన్నడూ చూడని విచిత్ర వాతావరణం మాత్రం కళ్ళకు కడుతోందిపుడు. కానీ ఎవరూ ఏమీ చేయలేని నిస్సహాయతతో ఉన్నారన్నదే నిజం.

## మొక్కుబడిగా కొల్లేరు అభయారణ్య చెక్‌పోస్టులు

ఏలూరు, జూలై 13, : కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల సరిహద్దులో సహజ సిద్ధంగా ఏర్పడిన కొల్లేరు సరస్సు 11వ శతాబ్ద ప్రాంతంలో ఒక పట్టణం. 17వ శతాబ్దం వరకూ ఇక్కడ మనుషులు సంచరించారు. అయితే తెలుగు రాజుల కాలంలో కొల్లేరు పట్టణం దగ్ధమైపోయినట్లు చరిత్ర చెబుతోంది. తదనతంరం పెద్దగొయ్యిగా ఏర్పడి, గోదావరి, కృష్ణా నదుల నుంచి వచ్చే అదనపు నీరు, వరదల నీటితో ఈ ప్రాంతం ముంపునకు గురైంది. సముద్రమట్టానికి 10 అడుగుల ఎత్తు వరకూ సుమారు 314 చ.మైళ్ల విస్తీర్ణంలో నీరు నిలబడి ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఒక సరస్సుగా గుర్తించి, కొల్లేరు సరస్సుగా నామకరణం చేశారు. ఇలా 18వ శతాబ్దం ప్రారంభంలో కొల్లేరు సరస్సుగా ఏర్పడింది. సరస్సులో వివిధ రకాల చేపలు, కలువ కాయలు(కలేబికాయలు), నాచు కాయలు ఇలా ఎన్నో రకాల మొక్కలు నీటిలోంచి పుట్టుకువచ్చి కాయలు కాస్తుండేవి. ఆ కాయల్ని తినేందుకు విదేశాల నుంచి 200 రకాలకు పైగా పక్షులు వలస వచ్చేవి. వీటితో పాటు స్థానిక పక్షులు లక్షలాదిగా కొల్లేరులో జీవించేవి. అయితే రానురాను పక్షులు ఇక్కడ మనుగడ సాగించే పరిస్థితులు కానరావడం లేదు. కొల్లేరు అభయారణ్య పరిరక్షణకు గత ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా ఆచరణకు నోచుకోలేదు. కొల్లేరుతో పాటు ఐదో కాంటూర్‌ను పరిరక్షించడానికి నిత్యం పహారా కాయాల్సిన యంత్రాంగమే చోద్యం చూస్తోంది. ఫలితంగా ఒకనాడు కొల్లేరులో తిరుగుతున్న తిమింగాల్ని సైతం లెక్కచేయకుండా బాంబులతో పేల్చేసిన చెరువుల స్థానంలో నేడు పుట్టగొడుగుల్లా కొత్త చెరువులు పుట్టుకొస్తూనే ఉన్నాయి. అడపాదడపా దాడుల పేరుతో ఎంపిక చేసుకున్న వారిని భయభ్రాంతులకు గురిచేసి, కాసులు దండుకోవడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి.ఆటపాకలోని రక్షిత పక్షుల కేంద్రంలో కూడా పక్షుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. వందలాది విదేశీ పక్షులు మృత్యువాత పడుతున్నాయి. సాక్షాత్తూ అటవీశాఖ అధికారుల కళ్లముందే ఈ దారుణం జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పక్షుల కేంద్రంలో యంత్రాలతో అభివృద్ధి పనులు చేయకూడదనే నిబంధన ఉన్నా అమలు కావడం లేదు. పక్షులు సంచరించే ప్రాంతాల్లో విచ్చల విడిగా చేపలు, రొయ్యల చెరువులు పుట్టుకొస్తుండటంతో మేత, యాంటి బయోటిక్స్ విని యోగం



విచ్చలవిడిగా జరుగుతూ పక్షుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయి. ఏటా వేసవిలో కొల్లేరులోని వందలాది ఎకరాల్లో కిక్కిస దగ్ధమవుతోంది. కిక్కిస మంటల్లో వేలాది పక్షులు, పక్షి గుడ్లు మాడి మసైపోతున్నాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కొల్లేరు కుచించుకుపోతోంది. సరస్సు మనుగడకు ప్రమాదం ఏర్పడింది. అంతరించే స్థాయికి పక్షులు చేరుకున్నాయి. కొల్లేరు కిలకిల రావాలు వినాలంటే, సరస్సు మనుగడ కాపాడాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొల్లేరు సరస్సుపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.కొల్లేరు సరస్సులో జలాలు కనుమరుగవుతున్నాయి. కొల్లేరు ప్రాంతం నెరలు తీసి బీడు బారుతోంది. వివిధ రకాల ఫ్యాక్టరీలకు చెందిన రసాయన వ్యర్థాలతో కూడిన నీరు కొల్లేరులో చేరుతోంది. దీంతో పక్షులు చనిపోతున్నాయి. వాటి కళేబరాలు పచ్చిక పొదల్లో పడి కుళ్లి కృశించిపోతున్నాయి. ఇలా మృత్యువాత పడుతున్న వాటిలో ప్రసిద్ధిగాంచిన విదేశీ పెలికాన్ పక్షులూ ఉన్నాయి. కొల్లేరు అభయారణ్యాన్ని పరిరక్షించేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు మొక్కుబడిగా ఉన్నాయి. అభయారణ్య పరిధిలో కృష్ణా జిల్లాలో రెండు, పశ్చిమగోదావరి జిల్లాలో 4 చెక్ పోస్టులున్నాయి. చేపల మేత, మందులు, వాహనాల రాకపోకల నిషేధంతో పాటు, కొల్లేరు పక్షుల్ని రక్షించాల్సిన బాధ్యత చెక్‌పోస్టు అధికారులు, సిబ్బందిపై ఉంది. వీరు సరిగా పట్టించుకోనందున అభయారణ్యంలోకి వెళ్లకూడనివన్నీ వెళ్లిపోతున్నాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వామ్మో..అతిసార

రాజమండ్రి, జూలై 13, :సామర్లకోట పరిసర ప్రాంతాల్లో అతిసార జాడలు కనిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వాంతులు విరోచనాలతో బాధపడుతున్న కేసులు ఆసుపత్రిలో నమోదు అవుతున్నాయి. తాజాగా అతిసార బారిన పడిన ఇరువురు సామర్లకోట ప్రభుత్వ క్లస్టరు ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, కొద్దిపాటి వర్షాలు, గోదావరి కాల్వకు కొత్తనీరు రావడం, నీటి కలుషితం, ఆహార కాలుష్యం వంటి కారణాల వల్ల అతిసారం ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు నిత్యం పంపింగ్ చేస్తున్న గోదావరి రక్షిత జలాలను మరింతగా శుద్ధిచేసి క్లోరిన్, ఆలం శాతం మరింత పెంచి త్రాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. సామర్లకోట గోదావరి కాల్వ మూసివేత సమయంలో సమీప పరిశ్రమల కలుషిత జలాలు అదిక సంఖ్యలో గోదావరి కాల్వలో కలిసాయి. దాంతో మున్సిపాల్టీ నీటి శుద్ధిపై మరింత దృష్టిపెట్టాల్సి ఉంటుంది. అలాగే చిన్న చిన్న పైపులైన్ల లీకులు అరికట్టాలి. లేదంటే తాగునీరు కలుషితం అయ్యే అవకాశాలున్నాయి. అలాగే ముందస్తు హెచ్చరికలు ప్రకటనలు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. నిల్వమాంసం, చేపలు విక్రయాలపై దాడులు చేపట్టి నిరోధించాలి. కాగా సామర్లకోట పరిసర ప్రాంతాల్లో అడపాదడపా డయేరియా కేసులు నమోదవుతున్నాయని, ఈ విషయమై మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చెప్పారు. ముఖ్యంగా నిల్వ మాంసం చేపలు తినడం వల్ల, కలుషిత జలాలు తాగడం వల్ల డయేరియా భారిన పడే అవకాశాలున్నట్లు చెప్పారు. కేసులు సంఖ్య పెరగక ముందే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని సూచించగా, మున్సిపల్ కమిషనర్ స్పందించి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు నిల్వ మాంసం, చేపలు తినరాదని, నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. వాంతులు విరోచనలు అధికంగా అవుతుంటే వెంటనే ఆసుపత్రికి తరలిరావాలని సూచించారు. కాగా సీజనల్‌గా వచ్చే వ్యాదుల పట్ల ఇప్పటికే మున్సిపాల్టీ పరంగా అప్రమత్తంగా ఉండి చర్యలు చేపడుతున్నారు. నిత్యం గోదావరి జలాల శుద్ధిచేసే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నామన్నారు. అవసర మైన మేరకు జలాలు శుద్ధిచేసి పైపు లైన్లుకు లీకులు లేకుండా ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో పారిశుద్ధ్యం పనులు సకాలంలో చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఆయన సూచించారు.

## సీమలో తమ్ముళ్ల మౌనం

తిరుపతి, జూలై 13, :తెలుగుదేశం పార్టీ రాయలసీమలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. దీనికి తోడు ఇప్పుడు నీటి వివాదం ఆ పార్టీని మరింత ఇబ్బంది పెట్టేవిధంగా మారింది. రాయలసీమలో తెలుగుదేశం పార్టీ గత ఏడేళ్లుగా బలహీనంగా ఉంది. 2014 ఎన్నికల్లోనూ పెద్దగా ఇక్కడ ఫలితాలు దక్కలేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో అయితే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకి దక్కింది కేవలం మూడు సీట్లే. అవి చంద్రబాబు, బాలకృష్ణ, పయ్యావుల కేశవ్ లు మాత్రమే గెలిచారు.రాయలసీమలో తెలుగుదేశం పార్టీకి బలమైన నేతలున్నారు. పేరున్న నేతలే పదుల సంఖ్యలో ఉన్నారు. సుదీర్ఘకాలం నుంచి వారు రాజకీయాల్లో ఉన్నవారే. అయితే రాయలసీమ ఎత్తిపోతల పథకం, రాజోలి బండ వివాదాలు ఇప్పుడు తెలుగుదేశం పార్టీని ఇరకాటంలోకి నెట్టాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఆ ప్రాంతానికి సాగు, తాగు నీటి సమస్య చాలా వరకు తీరుతుంది. అయితే ఇది పూర్తయితే క్రెడిట్ మొత్తం జగన్ కే దక్కుతుంది.ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఈ వివాదం మరింత ముదురుతుంది. ఇది వైసీపీకి అడ్వాంటేజీగా మారుతుంది. వైసీపీ రాయలసీమ నేతలంతా గొంతెత్తుకుని అరుస్తున్నారు. కానీ తెలుగుదేశం పార్టీ నేతలు మాత్రం ఈ వివాదం పై నోరు మెదపడం లేదు. తమ ప్రాంతానికి దక్కుతున్న ప్రయోజనాన్ని అడ్డుకుంటున్న తెలంగాణ ప్రభుత్వంపై ఏమీ అనలేకపోతున్నారు. ఈ వివాదంపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశించడమే కారణం. ఈ వివాదం కేసీఆర్, జగన్ లు సృష్టించినవేనన్నది చంద్రబాబు నమ్మకం. తమను మరింత బలహీన పర్చేందుకు వారిద్దరూ ఆడుతున్న గేమ్ గా చంద్రబాబు అనుమానిస్తున్నారు. అందుకే ఈ వివాదంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని చంద్రబాబు కొంత కటువుగానే నేతలకు చెప్పారట. దీంతో రాయలసీమ తెలుగుదేశం నేతలు ఈ వివాదంపై మౌనంగానే ఉన్నారు. ఇది తమకు భవిష?యత్ లో నష్టం చేకూరుస్తుందని వారు చెబుతున్నారు

### మైనస్..ప్లస్ పై అంచనాలు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు స్ట్రాటజీయే వేరు. ఒకచోట మైనస్ లో ఉన్నా, మరోచోట ప్లస్ లోకి పార్టీని తీసుకెళ్లాలని ఆయన ఎప్పటికప్పుడు తమ వ్యూహాలను అమలు చేస్తుంటారు. రాయలసీమలో తెలుగుదేశం పార్టీ బలహీనంగా ఉంది. బలమైన నేతలున్నప్పటికీ జగన్ తీసుకుంటున్న చర్యలతో పార్టీకి ఓటు బ్యాంకు క్రమంగా తగ్గుతూ వస్తుంది. కర్నూలుకు న్యాయరాజధానిగా ప్రకటించడంతో పాటు రాయలసీమ ఎత్తిపోతల పథకం విస్తరణ ప్రాజెక్టుతో జగన్ కు మరింత గ్రాఫ్ పెరిగింది.రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో చంద్రబాబు ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను తనను ఇబ్బంది పెట్టడానికే ఈ డ్రామా ఆడుతున్నారని ఆయన భావిస్తున్నారు. అందుకే కనీసం రాయలసీమ ఎత్తిపోతల పథకం సీమ నేతలు కూడా నోరు విప్పకుండా కట్టడి చేయగలిగారు. దీంతో సీమలో టీడీపీకి మరింత ఇబ్బందికరంగా మారింది. గత రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో రాయలసీమలో జగన్ కు ఆధిక్యత దక్కింది.దీంతో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై జగన్ ను ఇరకాటంలో నెట్టే ప్రయత్నాన్ని చంద్రబాబు మొదలు పెట్టారు. ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు జగన్ కు లేఖ రాయడం చంద్రబాబు ఆలోచనే. రాయలసీమ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులను నిలిపేయాలని టీడీపీ ఎమ్మెల్యేల చేత డిమాండ్ చేయిస్తున్నారు. ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలే ఈ లేఖ రాయడం, జిల్లాకు అన్యాయం జరుగుతుందని చెప్పడంతో ఆ జిల్లాలో పార్టీకి కొంత ప్లస్ అయ్యేలా చంద్రబాబు వ్యూహరచన చేశారంటున్నారు.గత ఎన్నికల్లోనూ ప్రకాశం జిల్లాలో టీడీపీ నాలుగు స్థానాలు దక్కాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండకుంటే ప్రకాశం జిల్లాకు నీళ్లు రావని, ఎడారిగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలో టీడీపీకి బలమైన క్యాడర్ , ఓటు బ్యాంకు ఉండటంతో కనీసం దానినైనా కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే చంద్రబాబు టీడీపీ ఎమ్మెల్యేల చేత లేఖ రాయించారన్న టాక్ వినపడుతుంది. మొత్తం మీద ఒక చోట మైనస్ అయినా మరోచోట ప్లస్ అయ్యేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాల్సి ఉంది.

# ఔను వైసీపీ, జనసేన నేతలు ఇష్టపడ్డారు

గుంటూరు, జూలై 13, :ఎప్పుడూ.. ఉప్పు-నిప్పుగా ఉండే.. జనసేన-ఏపీ అధికార పార్టీ వైసీపీలు ఒక్కటి కావడం.. ఒకకీలక పదవి విషయంలో గప్‌చుప్‌గా సర్దుబాటు చేసుకోవడం.. రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఏపీ సర్కారుపై ఎప్పుడూ విమర్శలు గుప్పించడమే పనిగా జనసేన అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. స్థానిక ఎన్నికల సమయంలోనూ.. టీడీపీతో అంతర్గత లాలూచీ చేసుకుని.. జనసేన నాయకులు కొందరు జిల్లాల్లో మంత్రాంగం నడిపారు. ఈ క్రమంలోనే కొందరు గెలిచారు కూడా. ఇప్పుడు గుంటూరులో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ పదవి కోసం.. జనసేనకు వైసీపీ నేతలు సహకరించారని స్పష్టంగా తెలుస్తోంది.గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా ఇటీవల జనసేనకు చెందిన బోనబోయిన శ్రీనివాసయాదవ్‌నే మరోసారి ఎన్నుకున్నారు. అయితే.. వాస్తవానికి ఇది వైసీపీకి దక్కాల్సిన పదవి. అయినప్పటికీ.. వైసీపీ నేతలు కానీ, కార్యకర్తలు కానీ.. ఈ విషయంలో ఎలాంటి అడ్డు చెప్పకపోవడం చర్చనీయాంశంగా మారింది. విషయంలోకి వెళ్తే.. ఐదేళ్ల క్రితం అర్బన్ బ్యాంకు చైర్మన్ ఎన్నిక జరిగినప్పుడు వైసీపీకి చెందిన కీలక నాయకులు పోటీకి ప్రయత్నించారు. నామినేషన్ కూడా దాఖలు చేసేందుకు రాగా అప్పట్లో వారిని కొంతమంది అడ్డుకొన్నారు. అప్పట్లో వైసీపీ ప్రతిపక్షంలో ఉండడం.. జనసేన అప్పటి అధికార పార్టీ టీడీపీకి అనుకూలంగా ఉండడం తెలిసిందే.దీంతో జనసేన గుంటూరు లోక్‌సభ ఇంచార్జ్.. బోనబోయిన శ్రీనివాసయాదవ్ అప్పట్లో గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కానీ, ఇప్పుడు కూడా ఆయనే రెండోసారి ఎన్నిక కావడం గమనార్హం. వాస్తవానికి ఇప్పుడు అధికారం మొత్తం వైసీపీ చేతుల్లో ఉంది. అధికారులు కూడా వారి మాట జవదాటరు. అయినాసరే అర్బన్ బ్యాంకు చైర్మన్ ఎన్నికకి ఆ పార్టీ నాయకులు కనీసం బరిలోకి కూడా దిగలేదు. దీంతో గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంలో జనసేన-వైసీపీ నేతల మధ్య అసలు ఏం జరిగింది? అనేది చర్చనీయాంశంగా మారింది.అయితే.. ఈవిషయంలో మాజీ స్పీకర్, జనసేన రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్.. నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకున్నారని.. జనసేన అధినేత.. పవన్ సూచనల మేరకు నాదెండ్ల మంత్రాంగం జరిపారని అంటున్నారు. అయితే.. ఇదొక్కటేనా.. ఇంకేమైనా జరిగిందా? అనేది ఆసక్తిగా మారింది మరి చూడాలి.. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో.

# నో మాస్క్.. నో రైడ్..

## మాస్క్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఆర్టీఓ కె రామ్ ప్రసాద్



విజయవాడ13జులైప్రజాపాలన:కరోన పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని, మన కొ ద్దిపాటి నిర్లక్ష్యం తిరిగి కరోన వ్యాప్తికి కారణం కాకూ డదని ఆర్టీఓ కె రామ్ ప్రసాద్ పేర్కొన్నారు.మంగళ వారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యా ప్తంగా మాస్క్ ధరించకుండా వాహనాలు నడుపు తు న్న వారికి అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగం గా స్థానిక బందర్ రోడ్డు లోని ఆర్%ట%బి కార్యాలయం ముందు ఆర్టీఏ అధికారులు నో మాస్క్ నో రైడ్ కా ర్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీఓ కె రా మ్ ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణకు మా స్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం తప్పని సరని దానితో పాటు వ్యాక్సిన్ ప్రతి ఒక్కరు తప్పనిస రిగా వేయించుకోవాలన్నారు.

వ్యాక్సిన్ వేయించు కున్న కూడా మాస్క్ ధరించకుండా రోడ్లపైకి వస్తే కరోన బారిన పడే అవకాశాలు ఉన్నాయన్న విషయాన్ని ప్ర తి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మన కుటుంబం తో పాటు, సమాజం శ్రేయస్సు దృశ్య మాస్కులు ధ రించడం తప్పనిసరి అన్నారు. ప్రజల్లో కోవిడ్ పై మ రింత అవగాహన కలిగించేందుకు డిటీసీ యం పు రేంద్ర ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు, వాహన చోదకులకు, ప్రయాణికులకు కౌన్సిలింగ్ ఇస్తు న్నామన్నారు. వ్యక్తిగత వాహనాలు నడిపేవారు వారి తో పాటు ప్రయాణించే వారు కూడా తప్పనిసరిగా మాస్కు ధరించాల్సిందేనన్నారు. ముఖ్యంగా ఆ టో డ్రైవర్లు పూర్తి స్థాయిలో మాస్కులు వినియోగిం చ కుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఘటనలు చూస్తున్నామని రామ్ ప్రసాద్ తెలిపారు. ప్రయాణికులను చేరవేసే బస్సులు,ఆటోలు, క్యాబ్ లు నడిపే డ్రైవర్లు మా స్కు లు ధరించడమే కాకుండా వాహనాలలో ఎక్కే ప్రయా ణికులు కూడా మాస్కులు దరించేలా చూడాలన్నారు, అలా ధరిస్తేనే వాహనంలోకి అనుమతించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరోన నియంత్రణపై ప్రజల్లో అవగా హన పెంపొందించేందుకు కరపత్రాలను రూపొందిం చడం జరిగిందన్నారు. అవగాహన కార్యక్రమంలో భా గంగా బస్సులలో ఆటోలలో క్యాబ్ లలో ప్రయాణి స్తు న్న ప్రయాణికులకు కరపత్రాలను అందజేశారు. ఆ టో ల వెనుక భాగంలో పోస్టర్ లను అతికించారు.ఈ కా ర్యక్రమంలో ఆర్టీవో ఎ విజయసారథి, మోటార్ వాహ న తనిఖీ అధికారులు డి ఎస్ ఎస్ నాయక్, రాధిక దేవి, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అ ధ్య క్షుడు యం రాజుబాబు, కానిస్టేబుళ్లు, హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ సోమశేఖర్ సేవలు అభినందనీయం - టి.డి.పి. గ్రామపార్టీ నాయకులు చిన్నా



**ఘంటశాల, ప్రజాపాలన:** మండల పరిదిలోని శ్రీకాకుళం యూనియన్ బ్యాంక్ మేనేజర్ సోమశేఖర్ సేవలు అభినందనీయమనీ శ్రీకాకుళం టి.డి.పి. గ్రామాపార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) అన్నారు. మేనేజర్ సోమశేఖర్ బదిలీపై వరంగల్‌కు వెళ్ళటంతో గ్రామసర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, టి.డి.పి. గ్రామపార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ బ్యాంక్‌కు వచ్చిన ఖాతాదారులకు బ్యాంక్ సేవలందించటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. అలాగే బ్యాంకు అభివృద్ధి పధంలో నడవటానికి మేనేజర్ సోమశేఖర్ చేసి కృషి ఎనలేనిదన్నారు. అలాగే కొత్తగా వచ్చిన మేనేజర్ విక్రమ్‌రాజు, అసిస్టెంట్ మేనేజర్ శివప్రసాద్‌కు ఘనస్వాగతం పలికి పుష్పగిచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరావు, కొండవీటి నాని, కొండవీటి రవి, పువ్వాడ రవి, చింతల శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు మాస్కులు,శానిటైజర్లు



**ఘంటశాల, ప్రజాపాలన:** నిరంతరం ప్రజల మధ్యన సేవలందిస్తున్న ఫ్రంట్‌లైన్ వారియర్స్ అయిన రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, పాత్రికేయులకు తహశీల్దార్ టి.చంద్రశేఖర్‌నాయుడు చొరవతో విజయవాడ రోటరీక్లబ్ డైరెక్టర్, విశ్రాంత ఎయిర్‌పోర్స్ అధికారి మూల్పూరి రామ్‌గోపాలరావు మాస్కులు, శానిటైజర్‌లు స్థానిక తహశీల్దార్ టి. చంద్రశేఖర్ నాయుడు, యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు మాస్కులు,శానిటైజర్‌లు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ.ఈ. రాంకుమార్, గృహనిర్మాణ ఏ.ఈ. భాస్కరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.సుధాకర్, ఈ.ఓ.పి.ఆర్డీ జి. కిషోర్, ఏ.యస్.ఐ. దుర్గారావు, కానిస్టేబుల్ శేషగిరిరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీడీపీ నేతలు

విశాఖ: జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌ని టీడీపీ నేతల బృందం కలిసింది. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్‌ను కలిసినవారిలో అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణ మూర్తి, బుద్ధ నాగ జగదీశ్వర రావు, కిడారి శ్రవణ్, పలువురు స్థానిక నేతలు ఉన్నారు. తమ విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని టీడీపీ నేతలు మీడియాకు తెలిపారు.

## వరద ముంపున ముందస్తుగా పరిశీలించిన సూచనలు ఇస్తున్నగ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జూలై 13(ప్రజా పాలన)వరద ముం పున ముందస్తుగా పరిశీలించిన సూచనలు ఇస్తున్న గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి గ్రామ పంచా యతీ ఈ ఓ పి ఆర్ డి ఓ కే పద్మావతిపెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద ప్రజ లు తిరుపతమ్మ అమ్మవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆదే శించారు ఆ వరద నీరు పరిశీలించారు గ్రామపంచా యతీ ఈ ఓ పి ఆర్ డి ఓ పద్మావతి పేర్కొన్నారు అ క్కడ భద్రతగా పెనుగంచిప్రోలు విఆర్వో చైతన్య వి ఆర్వోలు బందోబస్తు గా పెట్టారు ఆలయం వద్ద ము నిగి ఇంట్లోకి పోయే దారి గేటు మూసివేశారు అనం తరం వరద పరిశీలించమని వారికి ఆదేశాలు ఇచ్చా రు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ బిల్ కలెక్టర్ .కె. వెంకటేశ్వరరావు అహ్మద్ జూనియర్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ గ్రేడ్ ఫైవ్ సెక్రెటరీ ఆశా లత . రాష్ట్ర బీసీ కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి బిసి నాయకులు చేని రాంబాబు అంగజాల కాశీరాజు ఓర్సు గోపయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆనందయ్య మందుతో ఎలాంటి ఇబ్బందులు లేవు: సామినేని విమలాభాను



పెనుగంచిప్రోలు జూలై 13(ప్రజాపాలన)పెనుగం చిప్రో లు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద బొ మ్మలు గాజులు నిర్వహించి షాపులు వారికి సామినేని విమలాభానుఆనందయ్య మందు పంపిణి చేశారు. విమలాభాను ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ నందయ్య ఆయుర్వేద మందు పంపిణీ కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రా మంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద బొమ్మలు షాపులు వారికి తోపుడు బండి, కాయ్ పండ్లు తదిత ర వృత్తులపై ఆధారపడి జీవించే చిరు వ్యాపారులకు ఆనందయ్య ఆయుర్వేద మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆనందయ్య ముం దుకు మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తు తం రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఆ నందయ్య మందు పంపిణీ చేయడం జరుగుతుందని, పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ దేవస్థా నం వద్ద షాప్ లో నిర్వహించే వాళ్ళు కు ఆనందయ్య మందును పంపిణీ చేస్తామని అన్నారు. ఆనందయ్య ఆయుర్వేద మందును పంపిణీ చేయడంసంతోషంగా ఉ ందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చి వేల్పుల పద్మ కుమారి రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రో లు మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వూట్లా నాగేశ్వరరావు ఎండిఓ బి రాజు ఈ ఓ పి ఆర్ డి ఓ పద్మావతి ఆశాలత కాకాని స్రవంతి రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి ఉ పాధి హామీ ఆఫీసర్ తిరుపతిరావు సొసైటీ అధ్యక్షు లు గింజిపల్లి నరసయ్య మాజీ జెడ్పిటిసి కాకాని శ్రీని వాసరావు పెనుగంచిప్రోలు మండలం ఆర్.బి కేంద్రాల చైర్మన్ చుంచు బెనర్జీ మున్సిపల్ మండల వైఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు రంగిశెట్టి దుర్గ నియోజకవర్గ యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆలయ అర్చకులు తో అభిషేకం జరిపించారు.

## లెట్జ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం



చీరాల(ఒంగోలు) : లెట్జ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు జయంతి పేటకు చెందిన జంగా రమేష్‌బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవటంతో, వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. ఈ విషయాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు తెలుసుకొని, ఫౌండేషన్ చైర్మన్ ఎన్.ఆర్.ఐ.లు రామిశెట్టి దిలీప్ కుమార్,అనూష దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సహాయ సహకారాలతో బాధిత కుటుంబానికి 40 వేల రూపాయల నగదుతో పాటు 50 కేజీల బియ్యాన్ని మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ ఫౌండేషన్ తరపున పేదవారిని ఆదుకుంటామని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్ ,హర్ష ,అరవింద్ ప్రేమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## భారీగా ప్రోత్సాహకాలు... కానీ

విశాఖపట్టణం, జూలై 13, :క వైపే చూడు రెండవ వైపు చూడాలనుకోకు అని బాలయ్య సినిమాలో ఒక భారీ డైలాగ్ ఉంటుంది. అలాగే ఏపీలో కూడా జగన్ ఒక వైపే చూస్తూ ఇన్నాళ్ళు గడిపారు. రెండేళ్ళ పాలనలో చెప్పుకోవడానికి ఏముంది అంటే పంచుడే. డబ్బులు తెచ్చి కుమ్మరించడమే. లెక్కకు మిక్కిలిగా పథకాలను అమలు చేస్తూ వాటి పేర్లు కూడా అధికార పార్టీ నాయకులు మరచిపోయేటంతలా స్కీములను నడిపించారు. దీంతో విపక్షాలకు సైతం విసుగొచ్చి విమర్శలు సంధిస్తున్నాయి. అభివృద్ధి ఎక్కడా లేదని కూడా గట్టిగా గర్జిస్తున్నాయి.ఒక ప్రభుత్వం అంటే దాన్ని సమగ్రమైన రూపం కనిపించాలి. మనిషి తల వరకూ అందంగా ఉందని, కాళ్లూ చేతులు సన్నగా ఉంటే ఏం బావుంటుంది. ఇదే మేధావుల నుంచి వస్తున్న ప్రశ్న. మేము ప్రభుత్వ సమగ్రమైన రూపాన్ని చూస్తాం, మీలా ఒక వైపు చూసి బాగుంది అని చప్పట్లు కొట్టలేమని సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే గఫూర్ వైసీపీ నేతలకు ఈ మధ్య జరిగిన ఒక టీవీ చర్చలో గట్టిగానే ఇచ్చేశారు. ప్రభుత్వం అంటే కేవలం పంచుడు మాత్రమే కాదు అని ఆయన అభిప్రాయపడ్డారు. మరో వైపు చూస్తే జగన్ మీద మోజు తో మొదటి ఏడాది, కరోనాతో వచ్చిన సానుభూతితో రెండేళు గడచిపోయాయి. జనాలు కూడా ప్రశ్నించలేదు. ఇపుడు మాత్రం అభివృద్ధి కావాలన్నది మెల్లగా నినాదంగా మారుతోంది.దీంతో జగన్ కూడా తప్పనిసరిగా ఆలోచించాల్సిన అవసరం అయితే ఏర్పడింది. జగన్ కూడా తన ప్రాధ్యాన్యతలను ఇలా అయిదేళ్ళకు పంచుకున్నారేమో అని కూడా అనిపిస్తుంది. తాను చెప్పిన మాటలను, ఇచ్చిన హామీలను మొదటి రెండేళ్ళు పూర్తి చేసి అభివృద్ధి మీద తరువాత సంవత్సరాలలో దృష్టి పెట్టాలని ఆయన ఆలోచించారని అంటున్నారు. సరిగ్గా ఇపుడు ఆ టైమ్ వచ్చేసింది. అందుకే ఏపీలో పారిశ్రామికరణకు అనుకూల వాతావరణాన్ని జగన్ సిద్ధం చేస్తున్నారు. తాజాగా జరిగిన మంత్రి వర్గ విస్తరణలో ఏకంగా ఏపీకి 12 వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులు వచ్చేలా పలు అనుమతులు ఇస్తూ కార్యాచరణను రూపొందించారు.ఇక ఏపీకి ఐటీ కళ కట్టాలంటే ప్రోత్సాహకాలు పెద్ద ఎత్తున ఇవ్వాల్సిందే అని జగన్ డిసైడ్ అయ్యారు.అందుకే ఐటీ పాలసీలో ఇన్సెంటీవ్స్ ని కుమ్మరించేశారు. అటు ఐటీ ఉద్యోగులు, ఇటు ఐటీ సంస్థలు కూడా మెచ్చుకునేలా ఉభయతారకంగా ఈ పాలసీని డిజైన్ చేశారు. ఏపీలో మూడు ప్రాంతాలలో ఐటీ రంగం గట్టిగా స్థిరపడేలా చర్యలు తీసుకుంటున్నారు. మరో వైపు చూస్తే పారిశ్రామికవేత్తలకు ఉదారంగా భూమి, నీరు, విద్యుతు అందించేందుకు కూడా జగన్ సర్కార్ రెడీ అవుతోంది. మూడవ ఏడాది విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సులు కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు అంటున్నారు. కేవలం తూతూ మంత్రంగా వాటిని పెట్టడం కాకుండా మెటీరియలైజ్ అయ్యేలా చూడాలన్న పట్టుదలతో జగన్ ఉన్నారట. మొత్తానికి అభివృద్ధిని ఎంతో కొంత చూపించి వచ్చే ఎన్నికలను ఎదుర్కోవాలని జగన్ గట్టిగా తీర్మానించుకున్నారు అంటున్నారు.

## తెలుగు తిప్పలు

విజయవాడ, జూలై 13, :తెలుగు భాషాభివృద్ధి కుంటుపడుతోందని ఒక వైపు భాషాభిమానులు బాధ పడుతున్న పరిస్థితి ఉంది. మరో వైపు కేవలం ఉపాధి కోసం చదువులు అన్నట్లుగా తయారైన విద్యా వ్యవస్థలో మాతృ భాషలో బోధన తగ్గిపోతోంది. నిష్టూరమైనా ఇదే నిజం. అందరికీ తెలుసు తెలుగుకు తెగులు పట్టిందని, కానీ కోరి మరీ ఆ నేరాన్ని తమ మీద వేసుకోవడమే వైసీపీ పాలకులు చేస్తున్న పని. జగన్ అధికారంలోకి వచ్చకా తెలుగు భాషలో ప్రాధమిక విద్యా బోధనకు స్వస్తి పలకాలని నిర్ణయించారు. అది అతి పెద్ద దుమారమే లేపింది. కోర్టులలో కూడా ప్రజావ్యాజ్యాలు పడ్డాయి. ఇపుడు దానికి తోడు అన్నట్లుగా మరో వివాదానికి వైసీపీ సర్కార్ తావిచ్చింది.విభజన జరిగి ఏడేళ్లు అయినా తెలుగు అకాడమి ఆస్తుల వ్యవహారం తేలలేదు. విజయవాడలో ఆఫీస్ పెట్టి ఏపీ తెలుగు అకాడమిని నిర్వహిస్తున్నారు. దీని మీద సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. ఇదిలా ఉండగానే అకస్మాత్తుగా తెలుగు అకాడమి పేరుని జగన్ ప్రభుత్వం మార్చేసింది. తెలుగు సంస్కృత అకాడమీ అంటూ కొత్త పేరుతో జీవో రిలీజ్ చేసింది. దీంతో భాషాభిమానులు మండిపోతున్నారు. తెలుగుకు ఇదేం ప్రారబ్దం అని వారంతా మదన పడుతున్నారు. ఎంతో చరిత్ర ఉన్న అకాడమిని ఇలా చేయడమేంటి అని కూడా ప్రశ్నిస్తున్నారు.ఆరవ దశకంలో పీవీ నరసింహారావు తొలి అధ్యక్షుడిగా తెలుగు అకాడమీ మొదలైంది. ఆ తరువాత అనేక మంది పనిచేశారు. ఏటా వేలల్లో తెలుగు పుస్తకాలు ప్రచురిస్తూ తెలుగు వెలుగులు విరజిమ్ముతోంది. అటువంటి అకాడమీ పేరుని మార్చడం బాధాకరమనే అని అంటున్నారు. జగన్ ముందు తెలుగు చరిత్ర తెలుసుకోవాలని మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ అంటున్నారు. జనసేనాని కూడా వైసీపీ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇపుడు అంత అవసరం ఏమొచ్చింది అని ఆయన ప్రశ్నించారు. ఒక వేళ సంస్కృత భాష మీద మోజు ఉంటే దానికి వేరే అకాడమీ ఏర్పాటు చేయవచ్చుగా అన్న మాట కూడా అంటున్నారు.తెలుగుదేశం పార్టీతో ఎపుడూ వైసీపీకి రాజకీయ పోరు ఉండనే ఉంది. ఇపుడు తెలుగు అన్న మాట వింటేనే సమరానికి తయారైపోతారా అంటున్నారు భాషాభిమానులు. పాఠశాలలు తెరచుకుంటున్న వేళలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల తెలుగును ఏం చేయదలచుకున్నారో ముందే చెబుతున్నారా అని నిలదీస్తున్నారు. తన పంతం నెగ్గించుకోవడానికి ప్రభుత్వ పెద్దలు ఏకంగా తెలుగు వైభవానికే చేటు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే భాష, ప్రాంతం, కులం, మతం ఇవన్నీ బలమైన సెంటిమెంట్లే. వీటి జోలికి తెలిసి ఏ రాజకీయ పార్టీ పోదు. కానీ వైసీపీ సర్కార్ ఎందుకిలా చేస్తోంది అన్నది సొంత పార్టీలోనే చర్చగా ఉంది. ఈ పేరు మార్పు వల్ల ఒరిగేది ఏంటో కానీ భాషాభిమానుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని, తెలుగు అంటేనే వైసీపీకి వెగటా అన్న భావన కూడా బలపడిపోతోందని విమర్శలు వస్తున్నాయి. మరి జగన్ దీని మీద పునరాలోచిస్తే బాగుంటుందేమో.



# రాజమౌళి అందరి పనిని ఈజీ చేస్తారు

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తో సినిమా అంటే చాలా కష్టం అని.. ఆయన నటీ నటులను మరియు సాంకేతిక నిపుణులను చాలా కష్టపెడుతాడు అంటూ కూడా ప్రచారం జరుగుతుంది. కాని అవన్ని నిజం కాదని ఆయనతో వర్క్ చేసిన.. చేస్తున్న కొందరు చెబుతున్నారు. ఇటీవల మాటల రచయిత సాయి మాధవ్ బుర్ర మాట్లాడుతూ రాజమౌళి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను బాహుబలి సమయంలోనే రాజమౌళితో వర్క్ చేయాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల ఆ సినిమాకు వర్క్ చేయలేక పోయాను. కాని ఆర్ ఆర్ ఆర్ సినిమాకు నాకు ఆ అవకాశం వచ్చిందని అన్నాడు. రాజమౌళి తో సినిమా అనగానే చాలా మంది చాలా రకాలుగా భయ పెట్టారు. కాని ఆయనకు ఏం కావాలో చాలా క్లారిటీగా ఆయన ఉంటారు. పదే పదే మార్పులు చేర్పుల అవసరం ఉండదు. రచయితగా నా పనిని చాలా సులభం చేశారు. ప్రతి విషయంలో ఆయన చాలా స్పష్టంగా ఉండటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండానే నా వర్క్ పూర్తి అయ్యిందని సాయి మాధవ్ బుర్ర అన్నాడు. ప్రతి ఒక్కరి పని చాలా ఈజీగా అయ్యేలా రాజమౌళి పని ఉంటుందని.. ఆయన ఎంతో



క్లారిటీగా అన్ని విషయాల్లో కూడా ఉండటం వల్ల ప్రతి ఒక్కరు కూడా తమ పనిని ఈజీగా చేసేస్తారని చెప్పుకొచ్చాడు. ఇక ఆర్ ఆర్ ఆర్ లో హీరోల పాత్రలను గురించి సాయి మాధవ్ మాట్లాడుతూ.. రెండు సింహాలు హోరా హోరీ గా పోరాటం చేస్తున్నట్లుగా సినిమా ఉంటుంది. ఇద్దరికి కూడా సమానమైన స్క్రీన్ స్పేస్ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చాడు. రెండు పాత్రలకు ఆయన ఇచ్చిన ప్రాముఖ్యత సినిమా లో ఇద్దరు హీరోల రేంజ్ ను చూపిస్తుంది. రాజమౌళి సెట్ లో ప్రతి ఒక్కరి పనిని చాలా ఈజీగా మార్చేస్తారు. ఆయన ప్రతి విషయంలో కూడా చాలా డెప్త్ గా ఆలోచించడంతో పాటు అన్ని విషయాల్లో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల తేదీ విషయంలో ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సినిమా చివరి దశ షూటింగ్ ను జరుపుతున్నారు. రికార్డు స్థాయిలో సినిమాను పలు భాషల్లో పలు దేశాల్లో విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. 1940 బ్యాక్ డ్రాప్ తో అల్లూరి మరియు కొమురం భీమ్ల పాత్రలను తీసుకుని కల్పిత కథతో రూపొందించిన ఈ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి.

# రవితేజ టైటిల్ హైజాక్ పై బాలయ్య ఫ్యాన్స్ మండిపాటు

రవితేజ హీరోగా శరత్ మండవ దర్శకత్వంలో ఇటీవలే ప్రారంభం అయిన సినిమా ఫస్ట్ లుక్ ను విడుదల చేసిన విషయం తెల్సిందే. ఈ సినిమాకు ఎమ్మార్వో లేదా మరోటి అంటూ ప్రచారం జరుగుతున్న సమయంలో ఎవరు ఊహించని విధంగా రామారావు ఆన్ డ్యూటీ అంటూ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా చిత్రీకరణ మొదలైనప్పటి నుండే అంచనాలు భారీగా ఉన్నాయి. కొత్త దర్శకుడు అయినా కూడా రవితేజకు సూట్ అయ్యే మంచి కథ.. మంచి కంటెంట్ ఉండే సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో టైటిల్ మరింతగా సినిమాపై ఆసక్తిని పెంచే విధంగా ఉందంటూ రెస్పాన్స్ దక్కింది. రవితేజ అభిమానులు ప్రస్తుతం ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుగా చెబుతున్నారు. ఖిలాడి సినిమా విడుదలకు సిద్దం అయినా కూడా రామరావు ఆన్ డ్యూటీ సినిమా కోసమే వెయిటింగ్ అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అంతటి క్రేజ్ ను దక్కించుకున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమా విషయంలో బాలయ్య అభిమానులు కొందరు సోషల్ మీడియా లో మండి పడుతున్నారు. చాలా రోజులుగా బాలకృష్ణ హీరోగా అనీల్ రావిపూడి రామారావు గారు అనే సినిమాను చేసేందుకు చర్చలు జరుపుతున్నారని.. త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని తెలిసి కూడా రామారావు టైటిల్ ను రవితేజ హైజాక్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటున్నారు. రామారావు టైటిల్ బాలయ్య కు అనుకుంటూ ఉన్న సమయంలో రవితేజ సినిమా మేకర్స్ కాస్త అయినా చర్చించాలి కదా అంటూ నందమూరి అభిమానులు నెట్టింట హడావుడి చేస్తున్నారు. రవితేజ మరియు శరత్ మండవ కాంబోలో రూపొందుతున్న టైటిల్ విషయంలో అనీల్ రావిపూడి రెస్పాన్స్ ఏంటీ అంటూ నందమూరి అభిమానులు ప్రశ్నిస్తున్నారు. బాలయ్య కోసం అనీల్ ఆ టైటిల్ ను ఎందుకు రిజిస్ట్రర్ చేయలేదు అంటూ కొందరు ప్రశ్నిస్తుండగా కొందరు మాత్రం టైటిల్ విషయంలో అనీల్ ఎందుకు స్టాండ్ తీసుకోలేక పోయాడు అంటూ మరి కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య కోసం అనుకున్న కథ ను ఇప్పటికి అలాగే అనీల్ రావిపూడి ఉంచాడు. ఇప్పుడు కాకున్నా కొన్నాళ్ల తర్వాత అయినా బాలయ్యతో ఆయన సినిమా చేస్తాడనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కాని బాలయ్య కోసం టైటిల్ ను అనీల్ రావిపూడి రిజిస్ట్రర్ మాత్రం చేయించలేదు. టైటిల్ ను రిజిస్ట్రర్ చేయించక పోవడం వల్ల




ఇప్పుడు శరత్ మండవ ఆ టైటిల్ ను వాడేశాడు. బాలయ్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న సినిమా మొదలు కాకుండానే నిరాశ పర్చిందని కామెంట్స్ వినిపస్తున్నాయి. అనీల్ రావిపూడి కాస్త జాగ్రత్తపడి ఉంటే బాగుండేదని కొందరు అభిమానులు అంటున్నారు. ఇప్పుడు అనుకుని ఏమీ లాభం లేదు.. రామారావు ఆన్ డ్యూటీ సినిమా సక్సెస్ అవ్వాలని ఆ పేరుకు మరింతగా పాపులారిటీ రావాలని ఆశించడం తప్ప ఇప్పుడు ఏమీ చేయలేము అంటూ కొందరు నందమూరి అభిమానులు అంటున్నారు. బాలయ్య తో అనీల్ రావిపూడి సినిమా చేస్తే మరి ఏ టైటిల్ ను తీసుకుంటాడో చూడాలి. ప్రస్తుతం ఎఫ్ 3 సినిమా ను చేస్తున్న అనీల్ రావిపూడి ఆ తర్వాత బాలయ్య తో ఒక సినిమాను చేసేందుకు సిద్దం అవుతాడనే వార్తలు వస్తున్నాయి. భారీ ఎత్తు అంచనాలున్న అఖండ సినిమా తర్వాత గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమా ను బాలయ్య చేయబోతున్నాడు. ప్రస్తుతం అఖండ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నాడు. ఆ తర్వాత గోపీచంద్ మూవీ పట్టాలెక్కబోతుంది.

# దగ్గుబాటి కాంపౌండ్ సినిమాలన్నీ ఓటీటీకేనా?

కరోనా క్రైసిస్ కష్టకాలంలో సినీనిర్మాతలు గట్టెక్కేదెలా? నష్టపోవడం తప్ప వేరే మార్గం లేదా? అంటే సినిమాల్ని థియేట్రికల్ రిలీజ్ కోసం ఆపడం కంటే ఓటీటీలలో రిలీజ్ చేయడమే బెటర్ అని భావిస్తున్న వాళ్లే ఎక్కువ. అందుకు అగ్ర నిర్మాత డి.సురేష్ బాబు అతీతులేం కాదు. ఆయన తమ సినిమాల్ని ఓటీటీల్లో రిలీజ్ చేసేందుకే ఆసక్తిగా ఉన్నారు. మునుముందు పొంచి ఉన్న థర్డ్ వేవ్ భయాల నడుమ థియేటర్లను తెరిచినా కానీ జనం అంతగా రారని ఆయన నమ్ముతున్నారు. అందుకే ఎవరు ఎన్నిరకాలుగా హెచ్చరించినా దగ్గుబాటి కాంపౌండ్ సినిమాలన్నిటినీ ఓటీటీలకు విక్రయిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న ఓటీటీ రిలీజ్ కి స్కిప్ కొట్టి థియేట్రికల్ రిలీజ్ కోసం నారప్ప చిత్రాన్ని రెడీ చేస్తున్నారని ప్రచారమైంది. కానీ అంతలోనే వెంకీ నటించిన నారప్ప ఓటీటీ రిలీజ్ తేదీ ప్రకటించి షాకిచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియో లో జులై 20న నారప్ప ప్రసారం కానుంది. ఆ మేరకు అమెజాన్ ప్రైమ్ నుంచి అధికారిక ప్రకటన వెలువడడం షాకిచ్చింది. ఈ చిత్రం భారతదేశం సహా 200 పైగా దేశాలు భూభాగాలలో ప్రసారం కానుంది. వెంకీ నటించిన సీక్వెల్ మూవీ దృశ్యం 2 డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో రిలీజ్ కానుందని సమాచారం. ఇక సురేష్ ప్రొడక్షన్ నుంచే వస్తున్న విరాటపర్వం డీల్ కోసం నెట్ ఫ్లిక్స్ తో మంతనాలు సాగిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒప్పందం దాదాపు ఖరారైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మూవీ పెండింగ్ చిత్రీకరణ పూర్తి చేసుకుని ఇతర పనుల్ని ముగించేందుకు ప్రణాళికల్లో ఉన్నారు. రానా- సాయిపల్లవి జంటగా వేణు ఉడుగుల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుత సన్నివేశం చూస్తుంటే తెలంగాణ ఫిలింఛాంబర్ నియమావళి గురించి దగ్గుబాటి కాంపౌండ్ అంతగా వర్రీ అయినట్టు కనిపించడం లేదు. ఎగ్జిబిటర్ల



బాధలను దృష్టిలో ఉంచుకుని నిర్మాతలు ఎవరూ తమ సినిమాలను ఓటీటీల్లో రిలీజ్ చేయొద్దని ఇంతకుముందు తెలంగాణ ఫిలింఛాంబర్ హెచ్చరించింది. ఓటీటీలకు విక్రయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి నారంగ్ హుకుం జారీ చేశారు. కానీ దానిని సురేష్ ప్రొడక్షన్స్ అంతగా పట్టించుకోలేదా? అందుకే ఓటీటీ రిలీజ్ ల వైపే మొగ్గు చూపుతోందా? అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే నారప్ప బాటలోనే దృశ్యం 2.. విరాటపర్వం చిత్రాలను ఓటీటీల్లో రిలీజ్ చేయనున్నట్టు దగ్గుబాటి కాంపౌండ్ ఇంకా ప్రకటించలేదు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఆగాలి. ఇక డి.సురేష్ బాబు బాటలోనే చాలా మంది నిర్మాతల్లో థర్డ్ వేవ్ భయాలు అలానే ఉన్నాయి. అందుకే ఓటీటీ మార్గం వైపు ఆలోచిస్తున్నారన్న గుసగుసలు ప్రస్తుతం వేడెక్కిస్తున్నాయి. నాని - టక్ జగదీష్ .. నితిన్ - మ్యాస్ట్రో లాంటి చిత్రాలు ఓటీటీ రిలీజ్ లను కాదనుకుని థియేట్రికల్ రిలీజ్ కోసం వేచి చూస్తున్నాయని ప్రచారమవుతోంది. కానీ మునుముందు సన్నివేశం ఎలా మారనుందో చూడాలి.

# తిమ్మరుసుకే దిమ్మతిరిగే ట్రీట్ ముందుంది!

ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్యంతో నటుడు సత్యదేవ్ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. నటుడిగా అతడికి మంచి పేరొచ్చింది. ప్రస్తుతం అతడు నటిస్తున్న సినిమా తిమ్మరుసు. ట్యాక్సీవాలా ఫేం ప్రియాంక జవాల్కర్ కథానాయిక. కిర్రాక్ పార్టీ లాంటి బ్లాక్ బస్టర్ తరువాత దర్శకుడు శరణ్ కొప్పిశెట్టికి రెండవ చిత్రమిది. విజయనగర సామ్రాజ్యానికి చెందిన మహామంత్రి తిమ్మరుసు పేరునే ఈ మూవీకి టైటిల్ గా ఎంపిక చేయడం ఆసక్తికరం. తిమ్మరుసు అన్ని పనులు పూర్తి చేసుకుని జూలై 30 న రిలీజ్ కి రెడీ అవుతోంది. తాజాగా సత్యదేవ్ -ప్రియాంక జవాల్కర్ జంటపై తెరకెక్కించిన ప్రోమో సాంగ్ నుంచి ఒక ఫోటో రిలీజైంది. ఈ ఫోటోలో ప్రియాంక జవాల్కర్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తోంది. వైట్ షర్ట్ మినీ స్కర్ట్ ధరించి గాగుల్స్ పెట్టుకుని కార్ పై కూచుని గాలి పంకాను ఆస్వాధిస్తూ ఎంతో పోష్ లుక్ తో ఆకట్టుకుంటోంది. అలాగే సూట్ ధరించిన సత్యదేవ్ అంతే స్టైలిష్ గా కనిపిస్తున్నారు. ప్రోమో షూట్ నుండి స్టిల్ స్టైలిష్ గా ఆకట్టుకుంది. శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్- ఎస్ ఒరిజినల్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సుజన్ యరబోలు ఒక నిర్మాత. కోవిడ్ -19 సెకండ్ వేవ్ తరవాత రిలీజవుతున్న తొలి చిత్రంగా తిమ్మరుసు రికార్డుల కెక్కుతోంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు రిలీజ్ కానున్నాయి. నారప్ప-దృశ్యం 2-విరాటపర్వం



థియేట్రికల్ రిలీజ్ కావాల్సి ఉన్నా.. ఓటీటీల్లో రిలీజవుతున్నాయన్న ప్రచారం ఉంది.


## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లి మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లికి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

ఆశయాలు

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటిస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

**ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
నమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సాంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376

తెలంగాణ
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై ఫూలే... జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com